website : www.yagnopaveetham.co.in e mail : yagnopaveetham@gmail.com

# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక




ధర్మో రక్షతి రక్షితః
Kamaraju Annapurnamma Charitable Trust
కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్
సర్వేజనాః సుఖినోభవంతు
శ్రీ సరస్వతి విద్యా పథకం - ౨౦౨౩ విద్యా సంవత్సరం
ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు శ్రీ సరస్వతి విద్యా పథకం ద్వారా ఉపకార వేతనముల పంపిణీ కార్యక్రమం
ట్రస్టు వారి నియమ నిబంధనలు :
E-mail : help@kactrust.org
కామరాజు నరేంద్ర కుమార్
చైర్మన్ : కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్టు
హైదరాబాద్
ఆదిత్య కామరాజు
అడ్మినిస్ట్రేటర్
కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్టు
E-mail : help@kactrust.org
రాఘవ కలగ
వాలంటీర్
కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్టు
సెల్ : 7337252627
వాట్సప్ : 8885563563

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు
బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి.
అపుడే సమాజం బాగుంటుంది.
"సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే
బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి,
తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు
తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.
ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే
**"స్వర్గథామమే"** అవుతుంది.
ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 250/-**
**3సం॥లకు రు. 700/-**
**5సం॥లకు రు. 1200/-**
**జీవితచందా రు. 2,500/-** (12 సం॥)

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,
మార్కాపురం- 523316,ప్రకాశంజిల్లాకు పంపండి.

**S.B.I.Online A/C No:**
నెం:**30186257961** **For NETT BANKING**
**I.F.S.Code: S.B.I.N0012918**
**googlePay/ Phonepay ద్వారా 9966250595కి**
పంపవచ్చు.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1. దేశభక్తి 2. హిందుత్వం
3. ఆస్తికత్వం 4. సదాచారాల సంరక్షణ
5. వేదాల పరిరక్షణ 6. శీలత

**ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.**


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారిఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.200
ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును.
పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా PAGE MAKER (6.5), ANU (7)లో వాట్సాప్‌లో 9966250595కు 20వతేదీలోగాపంపాలి. googlePay/ Phone pay/ Paytm ద్వారా 9966250595కి పంపవచ్చు.
-సంపాదకులు



ప్రారంభం: అక్టోబర్-2004




# యజ్ఞోపవీతం


5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.




**శ్రీగాయత్రీ మంత్రం**
ఓం భూర్భువ స్సువ:। ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్॥


Website : www.yagnopaveetham.com email : yagnopaveetham@gmail.com



సంపుటి : 20 ఆగష్టు - 2023 సంచిక : 5


## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | : 5 |
| ఆగష్టు నెల శుభముహుర్తాలు,పండుగలు,సెలవులు | : 6,7 |
| ఎందరెందరో బ్రాహ్మణ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం మన స్వాతంత్ర్యం | : 8 |
| నిజ శ్రావణం ఎప్పుడు మొదలవుతుంది? | : 9 |
| విజయవంతమైన తెలంగాణ బ్రహ్మగర్జన | : 10 |
| వార్తలు | : 11 |
| లోకహితం కోరేవాడు "పురోహితుడు" -డా॥ కె.అరవిందరావు | :12,13 |
| ధీనత్వంలో ఝాన్సీలక్ష్మీభాయి వారసులు | : 14 |
| వార్తలు | :15,16 |
| చిత్రం,,భళారే,,,విచిత్రం... | : 17 |
| వికాసమంత్రాలు మరియు వార్తలు | : 18 |
| వార్తలు | : 18 |
| ధారావాహికం- మానవధర్మ చంద్రిక | : 19 |
| ధారావాహికం- ధర్మసందేహాలకు సమాధానాలు-బ్రహ్మశ్రీ -అన్నదానం | :20,21 |
| వార్తలు | :22,23 |
| మంగళకరమైన వ్రతం -శ్రావణ మంగళవార వ్రతం | :24,25 |
| ధారావాహికం:-అద్వైత వేదాంతం | : 26 |
| పండ్లు ఇలా తిన్నారంటే ఈజీగా బరువు తగ్గుతారు | : 27 |
| ఆహారపదార్థాలు రుచిగా ఉండాలంటే .... | : 28 |
| ఆగష్టు నెల రాశిఫలాలు | : 29 |
| ప్రకటనలు | : 30 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 31నుండి 38వరకు |


**యజ్ఞోపవీతం పాఠకులకు,ప్రకటనకర్తలకు,చందాదారులకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు!!**


గమనిక: ఈ పత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి ప్రచురకర్తకు గానీ,సంపాదకునికి గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము -సంపాదకులు

# మీ అభిప్రాయలు తెలపండి!
# యజ్ఞోపవీతం పత్రికలో ప్రచురిస్తాం! ఆచరిస్తాం!

“యజ్ఞోపవీతం” బ్రాహ్మణ చైతన్యమాసపత్రిక గత 19ఏళ్ళగా క్రమంతప్పక ప్రచురిస్తున్న విషయం మీకు తెలియంది కాదు. ఈ యజ్ఞోపవీతం పత్రికలో ఎప్పటికప్పుడు కొత్త శీర్షికలను మార్పులు,చేర్పులు చేసి ప్రచురిస్తుంది. అయితే మేము ఇచ్చే శీర్షికలను పాఠకులు ఎంత వరకు సంతృప్తినిస్తున్నాయో మాకు తెలియడం లేదు. అందుకే ఇపుడు పాఠకుల నుండి అభిప్రాయాలను సేకరించి,వారి మెజార్టీ అభిప్రాయాల మేరకు కొత్త శీర్షికలు,వ్యాసాలు కాని అందించాలని సంపాదకవర్గం భావిస్తుంది. కనుక పాఠకులు మీ అభిప్రాయాన్ని నిర్మోహమాటంగా ప్రస్తుతం కొనసాగుతున్న శీర్షికలపై అభిప్రాయాన్ని, అదే విధంగా మీకు ఏ ఏ విషయాలపై వ్యాసాలు కానీ, శీర్షికలు తెలిపితే వాటిని తప్పక అమలుపరచగలం. ఓ పోస్టుకార్డుపై మీ అభిప్రాయాలు తెలపవచ్చు. లేదా వాట్సాఫ్ నెం: 9966250595కు తెలియజేయవచ్చు. వాట్సాఫ్ చేయలేనివారు ఫోన్‌లో తెలుపవచ్చు. ఓఉత్తమ ఉత్తమ సలహా ఇచ్చిన వారికి పత్రిక ద్వారా అభినందనలు, తెలపడమేగాక, వారికి ప్రత్యేక బహుమతిని కూడా అందజేయగలం.

## విలేకరులు

మా స్వచ్ఛంధ ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,సెల్: **9963203924.**

శ్రీచీమలమర్రి వెంకటసుబ్బారావు,బంగోలు,సెల్: **9502431397.**

శ్రీముప్పాళ శివప్రసాద్,నరసరావుపేట. సెల్: **9247332807.**

శ్రీయం.సుబ్రహ్మన్యం,రైల్వేకోడూరు,సెల్: **7702632655.**

విలేకరులు

శ్రీఇ.గోపాలరావు,బేగంపేట,హైదరాబాద్,సెల్:**8465062272.**

శ్రీగుంటూరి భాస్కర రావు,విద్యానగర్,హైదరాబాద్,సెల్:

శ్రీతన్నీరు వెంకట పాండురంగ కల్యాణ్ శర్మ,చీరాల,సెల్:**9949577216.**

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్:**8019979039.**

**ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పట్టణప్రాంతాల్లో విలేకరిగా తమకు అర్హత ఉన్నదని భావించేవారు 2పాస్ పోర్టుసైజు ఫోటోలు, బయోడేటా, రూ.250/- పంపిన, వారికి ఐడెంటిటీ కార్డు, ఒక బ్యానర్, రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ, యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్ చేయవచ్చును.**

**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే !**

## యజ్ఞోపవీతం పత్రికకు వార్షిక చందాలు ఇక్కడ చెల్లించవచ్చు.

హైదరాబాద్‌లో - శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్ ,సెల్: **9963203924.**

నెల్లూరులో - శ్రీవంకాశ్రీహరిప్రసాదరావు, సెల్: **8019979039.**

తాడేపల్లి - శ్రీమతి మమతా వంశీకృష్ణ సెల్: **8885387990**

చెన్నైయ్ -శ్రీమతి మృదులా విక్రమ్ సెల్: **9500039386.**

వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

**జులై నెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు**

మా పాఠకులు,ఆత్మీయులు శ్రీయం.విజయభాస్కర్‌శర్మ,హైదరాబాద్- 5 వార్షిక చందా మా మాఆత్మీయ పాఠకుడు శ్రీయెం.చంద్రశేఖర్,కడప -2వార్షిక చందాలు చందాదాకులుగా చేర్పించినందుకు వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు!

అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం,త్రిపురాంతకం వారు - 2వార్షికచందాలు వీరికి మా ధన్యవాదాలు!

**యజ్ఞోపవీతం పత్రిక్కి చందాలు పంపేందుకు సులువైన మార్గాలు -**

**S.B.I.Online A/C No:నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918**

**పోస్టాఫీసులో** ఈ.యం.ఓ పంపవచ్చు లేదా **పోస్టల్ బ్యాంకు అకౌంట్ నెం.00161 0014047**, ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ **పేరుపై పంపవచ్చు.**

PhonePe **9966250595** Googlepe **9966250595**

**గోగుల్ పే లేదా ఫోన్‌పే ద్వారా నైనా** 9966250595 **కు కూడా చెల్లించవచ్చు!**

**డి.డి.లు/చెక్కులు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.**

ఈవిధానాలలో ఏదైనా వినియోగించుకుంటే మీరు **944045 8966** కు ఎందుకొరకు పంపుతున్నారో తెలిపి,మీచిరునామా పంపండి -సంపాదకులు

గమనిక: పేటీయంలో సెల్ నెంబరు ద్వారా దయచేసి పంపకండి!

**గమనిక:- యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలు ఒక కార్డుపై వ్రాస్తే ప్రచురిస్తాము.**





## సంపాదకీయం

# బ్రాహ్మణులకూ సమస్యలు ఉన్నాయి పట్టించుకునే నాధుడే లేడుప

ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణుల సమస్యలను పట్టించుకునే నాధుడు లేరు. మనకు ఉన్న ఇద్దరు ప్రజాప్రతినిధులవల్ల బ్రాహ్మణులకు ఒరిగింది ఏమీ లేదనే చెప్పాలి. రాష్ట్రంలో రాష్ట్రస్థాయిలోఉన్న బ్రాహ్మణ సంఘాలు లెక్కలేనన్ని ఉన్నా,వారి మనగడ కోసం తాపత్రయపడటం తప్ప, తోటి బ్రాహ్మణుల సమస్యలు ఏమిటి? అవి పరిష్కరించ డానికి ఏమి చెయ్యాలన్న ఆలోచనేలేదు. కాకతాళీయంగా రాష్ట్రప్రభుత్వం ఏదైన పథకం ఇతరులతో మనకు వర్తిస్తుందని ప్రకటిస్తే, దాన్ని తామవల్లే జరిగిందని పత్రికా ప్రకటనలు చేస్తుంటారు. మైనార్టీలను,బి.సీలను ఇలా పలువర్గాలతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమావేశాలు ఏర్పాటు ఆయా వర్గాలవారు ఏర్పాటు చేసుకుని,వారి సమస్యలు ఆయనకు వినతి చేసుకుంటే కొన్నింటిలో కొనైనా సమస్యలు పరిష్కరింపబడుతున్నాయి. ఐదేళ్ళ జగన్ పరిపాలనలో ఒక్కసారి కూడా ఏ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం ఆయన అపాయింట్ మెంట్ తీసుకోలేదు. ఆయన దృష్టికి మన సమస్యలు ఆయన తెలియజేయలేదు. ఇదీ ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణ సంఘాల నేతలు మరియు ప్రజా ప్రతినిధుల పరిస్థితి.

ఆంధ్రప్రదేశ్‌ను తెలంగాణా బ్రాహ్మణ సంఘాలతో పోల్చితే నూటికి నూరుశాతం తెలంగాణ బ్రాహ్మణులు సఫలీకృతులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బ్రాహ్మణ ప్రజాప్రతినిధులు గానీ,బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు ఆయా హోదాలతో వారి స్వంత పనులు చక్కెబెట్టు కుంటున్నారు తప్ప,రాష్ట్రంలోని బ్రాహ్మణులు ఇపుడు దిక్కులేని వారయ్యారు. అన్యకులస్థులు గానీ, ఆయా నియోజకవర్గాలలోని ప్రజాప్రతినిధులు బ్రాహ్మణ సామాజికవర్గాన్ని గురించి అసలు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు హయాంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ జగన్ ప్రభుత్వ హయాంలో నవరత్నాల్లో మన అదృష్టం బాగుండి కలిసినవి తప్ప మిగతా పథకాలన్నీ అటకెక్కాయి.

చంద్రబాబు హయాంకంటే మెరుగుపడుతుందని భావించిన బ్రాహ్మణులు **కొండ నాలికకు మందువేస్తే ఉన్న నాలికపోయిందన్న చందంగా తయారయ్యింది. హే భగవాన్! ఈ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణులకు ఎవరు దిక్కు!!**



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మైల్‌కు yagnopaveetham@gmail.com పంపగలరు

ప్రారంభం: అక్టోబర్-2004



# యజ్ఞోపవీతం



సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా సెల్: 9966250595, (ఫోన్ పే/గోగుల్ పే)



## ఆగష్టు,సెప్టెంబర్,అక్టోబర్ నెలల శుభముహూర్తాలు,సెలవులు,పండుగలు,



**అధిక శ్రావణ మాసము-18-7-2023 నుండి 16-8-2023 వరకు-**

## ఆగష్టు-2023.

ఆగష్టు-4వతేది-శుక్రవారం-తదియ-పూ.భా.-నూతన వ్యాపారాదీనాం ధను-సా.4.45.

ఆగష్టు-5వతుది-శనివారం-చవితి-ఉ.భా.నూతన వ్యాపారాదీనాం వృశ్చికం-ర.ప.1.30.

ఆగష్టు-6వతేది-ఆదివారం-పంచమి-రేవతి-డోలారోహణ-నామకరణం,అన్నప్రాశన యాత్రావ్యాపార క్రయవిక్రయములు కన్య-ర.ఉ.9.39.

ఆగష్టు-7వతేది-సోమవారం-షరుష్ఠి-అశ్వని-అన్నప్రాశన,కన్య-చోర ఉ.9.35.

**ఆగష్టు-8వతేది-మంగళవారం-శుక్రమౌఢ్యారంభం ప.1.58.**

ఆగష్టు-10వతేది-గురువారం-దశమి-రోహిణి-డోలారోహణ క్రయవిక్రయ వ్యాపార యాత్రాదీనామ్ వృశ్చికం-ర ప.1.10.,

**ఆగష్టు-18వతేదీన-శుక్రమౌఢ్యమి త్యాగము.**

## నిజ శ్రావణ మాసము-18-7-2023 నుండి16-8-2023 వరకు

ఆగష్టు-17వతేది-గురువారం-నిజ శ్రావణ-శుద్ధ పాడ్యమి-మఖ-వృశ్చికం-ప.12.42.

ఆగష్టు-18వతేది-శుక్రవారం-శుక్రమౌఢ్య త్యాగము-రా.7.21.

ఆగష్టు-19వతేది-శనివారం-తదియ-ఉత్తర-డోలారోహణ క్రయవిక్రయ నూతన వ్యాపారాదీనాం మకరం-ర.సా.5.16.

ఆగష్టు-20వతేది-ఆదివారం-పంచమి-హస్త-వివాహము,వృషభం-రాజ రా.12.08,చిత్త-గృహారంభ ప్రవేశములు.మిథునం-మతాం ర.రా.2.58,గృహారంభ ప్రవేశములు కర్కాటకం ర.తె.3.56.

ఆగష్టు-24వతేది-గురువారం-నవమి-అనూరాధ-వివాహ,గృహారంభములు కర్కాటకం-ర తె.3.41 ఏకాదశి-వివాహము,వృషభం చోర రా. 12.45.

ఆగష్టు-27వతేది-ఆదివారం-ద్వాదశి-ఉత్తరాషాఢ-గృహారంభం,గృహప్రవేశములు,కర్కాటకం- ర.తె.3.29.

ఆగష్టు-30వతేదీ బుధవారం-పూర్ణిమ-ధనిష్ట-డోలారోఒహణ క్రయవిక్రయములు. ధనస్సు-చోర.(మతాం ర) ప.3.03 శతభిషం- వివాహం,గటర్భాధాన,గృహప్రవేశములు వృషభం. ర.రా.11.30

ఆగష్టు-31వతేది-గురువారం-పాడ్వమి-శతభిషం- వివాహం,డోలారోహణ,క్రయవిక్రయములు,వృశ్చికం మతాం ర.ఉ. 11.48, పూర్వాభాద్ర-గర్భాధానం వృషభం-ర.రా.11.22.

## సెప్టెంబర్ నెల - 2023

సెప్టెంబర్1వతేది శుక్రవారం-విదియ-ఉత్తరాభాద్ర-వివవాహ,గర్భాదాన,గృహప్రవేశంలు,వృషభం-రాత్రి.11.22లకు.

సెప్టెంబర్-2వతేది-శనివారం- ఉత్తరాభాద్ర-డోలారోహణ-క్రయ,విక్రయములు,ధనుస్సు-ర పగలు. 2.51,రేవతి,వివాహ,గర్భాదాన,గృహప్రవేశములు. వృషభం-ర రాత్రి.11.18-వివాహ,గృహారంభ,గృహప్రవేశములు. కర్కాటకం-ర తెల్ల॥ 3.06లకు .

సెప్టెంబర్-3వతేది-ఆదివారం-చవితి-రేవతి-గృహారంభ,గృహప్రవేశములు,వృశ్చికం-రాజా పగలు.11.36లకు డోలారోహణ-క్రయ,విక్రయ,నూతన వ్యాపారాదులు,ధనుస్సు-ర.పగలు.2.47లకు,గృహారంభము,కర్కాటకం-తెల్ల.3.02లకు.

సెప్టెంబర్-6వతేది-బుధవారం-అష్టమి-వివాహ,గర్భాదాన,గృహప్రవేశములు,వృషభం-ర రాత్రి. 11.31లకు. చంద్ర,వివాహ,గృహారంభ,గృహప్రవేశములు.కర్కాటకం-ర.రాత్రి.2.50.

సెప్టెంబర్-7వతేది-గురువారం-అష్టమి-రోహిణి-వివాహ,గృహారంభ,గృహప్రవేశములు, వృశ్చికం- ర పగలు.11.21లకు నవమి-మృగశిర-వివాహ,గృహప్రవేశములు,మిథునం-ర రాత్రి. 1.48లకు వివాహ,గృహ్వారంభ,గృహప్రవేశములు,కర్కాటకం-చోర రాత్రి.2.47లకు.

సెప్టెంబర్-8వతేది-శుక్రవారం-నవమి-మృగశిర డోలారోహణ క్రయ,విక్రయములు, మకరం-ర.పగలు.3.59లకు.

సెప్టెంబర్-9వతేది-శనివారం-దశమి-ఆరుద్ర-విద3వఝారంభం,వృశ్చికం-రాజ పగలు.11.13లకు డోలారోహణ,క్రయ,విక్రయ,విద్యారంభములు,ధనస్సు-ర పగలు.2.24లకు గృహారంభం,కర్కాటకం,ర రాత్రి.2.39లకు.

సెప్టెంబర్-10వతేది-ఆదివారం-ఏకాదశి-పునర్వసు-గృహారంభ,విద్యారంగములు.వృశ్చికం-ఉద. 11.09లకు.

## బాధ్రపదమాసం-16-9-2023 నుండి 14-10-2023 వరకు

సెప్టెంబర్-16వతేది-శనివారం-భాద్రపద-శుద్ధ విదియ-హస్త-డోలారోహణ.అన్నప్రాశన,విద్యారంభ,వ్యాపార,క్రయ, విక్రయములు,వృశ్చికం-ర ఉద..10.46.

సెప్టెంబర్-17వతేది-ఆదివారం-తదియ-చిత్తా-డోలారోహణ-నూతన వ్యాపార,క్రయ,విక్రయములు,ధనస్సు-ర.పగలు.1.53లకు.

సెప్టెంబరు-22వతేది-శుక్రవారం-అష్టమి-మూల-డోలారోహణ-క్రయ,విక్రయ,వ్యాపారాదులు, వృశ్చికం- ర.పగలు. 10.22లకు డోలారోహణ, క్రయ,విక్రయ,వ్యాపారాదులు,మకరం-ర పగలు.3.04లకు.

సెప్టెంబర్-24వతేది-ఆదివారం-దశమి-పూర్వాషాడ-డోలారోహణం-విద్యారంభ,క్రయ,విక్రయ,వ్యాపారాదులు,వృశ్చికం-ర.ఉదయం. 10.14లకు డోలారోహణం-క్రయ,విక్రయ,వ్యాపారాదులు,ధనుస్సు-ర పగలు.1.25లకు.

సెప్టెంబర్-25వతేది-సోమవారం-ఏకాదశి-శ్రవణం-అన్నప్రాశన,డోలారోహణ-విద్యారంభ,క్రయ,విక్రయ,వ్యాపారాదులు వృశ్చికం-ఉదయం.10.10లకు.

సెప్టెంబర్-29వతేది-శుక్రవారం-పౌర్ణిమ-ఉత్తరాభాద్ర-డోలారోహణ-క్రయ,విక్రయ,వ్యాపారాదలు,మకరం-ర పగలు.2.36లకు.

## అక్టోబర్‌నెల - 2023

అక్టోబర్-15వతేది-ఆదివారం-పాడ్యమి-చితాత్త-క్రయ,విక్రయ,నూతన వ్యాపారాదులు,వృశ్చికం చోర ఉదయం.8.50 లకు నూతన దస్త్ర,క్రయ,విక్రయ,నూతన వ్యాపారాదులు,ధనుస్సు-ర పగలు.12.01లకు.

అక్టోబర్-16వతేది-సోమవారం-విదియ-స్వాతి,డోలారోహణ-అన్నప్రాశన,గృహారంభ,వైశ్యోపనైన,విద్యారంభ,క్రయ,విక్రయ,నూతన దస్త్రాదులు వృశ్చికం-ఉదయం.8.46లకు.

అక్టోబర్-18వతేది-బుధవారం-చవితి-అనూరాధ-అన్నప్రాశన,వివాహములు,వృశ్చికం-చోర. ఉదయం.8.38లకు.

అక్టోబర్-19వతేది-గురువారం-పంచమి-మూల-వివాహ,గర్భాదానం,వృషభం-రాజ రాత్రి.8.12లకు.

అక్టోబర్-20వతేది-శుక్రవారం-షష్ఠి-పూర్వాషాడ-గర్భాదానం,వృషభం-ర.రాత్రి.8.08లకు సప్తమి-గర్భాదానం, మిథునం-ర రాత్రి.10.57లకు.

అక్టోబర్-21వతేది-శనివారం-సప్తమి-పూర్వాషాడ-విద్యారంభము,వృశ్చికం-చోర.ఉదయం.8.26లకు.వైశ్యోపనయనములు.ధనుస్సు-ర ఉదయం.11.37లకు,అష్టమి-ఉత్తరాషాడ-వివాహ,గృహప్రవేశములు,మిథునం-ర రాత్రి. 10.54లకు వివాహ,గృహప్రవేశములు,కర్కాటకం-రాత్రి.11.52లకు-వివాహ,గృహారంభ,గృహప్రవేశములు. కన్య-ర తెల్లవారుఝామున-4.39లకు.

అక్టోబర్-22వతేది-ఆదివారం-అష్టమి-ఉత్తరాషాడ-అన్నప్రాశన,వివాహ,గృహారంభ,గృహప్రవేశ,క్రయ,విక్రయ ,వ్యాపారములు,ధనుస్సు-ర ఉదయం.11.33లకు-నవమి-శ్రవణం-వివాహం,కర్కాటక ర రాత్రి.11.48లకు. గృహారంభం,కన్య-ర తెల్లవారుఝామున-4.35లకు.

అక్టోబర్-23వతేది-సోమవారం-నవమి-శ్రవణం-అన్నప్రాశన,వైశ్యోపనయన,గృహారంభ,వ్యాపారరంభములు,వృశ్చికం ర ఉదయం.8.18లకు-గృహప్రవేశం,కర్కాటకం-ర రాత్రి.11.44లకు.

అక్టోబర్-25వతేది-బుధవారం-ఏకాదశి-శతభిషం-అన్నప్రాశసన,నూతన వ్యాపార,గృహారంభ,గృహప్రవేశములు, వృశ్చికం మతాం ర ఉదయం.8.11-గర్భాదానం,కర్కాటకం- ర రాత్రి.11.40లకు.

అక్టోబర్-26వతేది-గురువారం-త్రయోదశి-ఉత్తరాభాద్ర-డోలారోహణ. క్రయ,విక్రయములు,మకరం-ర.పగలు.. 12.49 లకు వివాహ,గర్భాదాన,గృహప్రవేశములు,కర్కాటకం-ర రాత్రి.11.33లకు-వివాహ,గృహ్యారంభ, గృహప్రవేశములు,కన్య-మతాం ర తెల్లవారుఝామున.(7 చంద్ర)జ

## నవంబరు-2023

నవంబరు-1వతేది-బుధవారం-మృగశిర-అన్నప్రాశస,గృహారంభ,వాణిజ్యాది,గృహప్రవేశములు,వృశ్చిక- ఉదయం. 7.44(7చంద్ర), వివాహ,గర్భాదాన,గృహారంభచగృహప్రవేశములు.వృషభం-మతాం ర రాత్రి.7.22లకు- వివాహ, గర్భాదాన, గృహ్యారంభ,గృహప్రవేశములు,మిథునం-ర రాత్రి.10.11లకు(1చంద్ర) పంచమి-వివాహ,గర్భాదాన, గృహారంభ,గృహప్రవేశములు,కర్కాటకం-ర రాత్రి.11.10లకు.

నవంబరు-3వతేది-షష్ఠి-పునర్వసు-గర్భాదాన,వృషభం-ర రాత్రి.7.14లకు.

నవంబర్-4వతేది-శనివారం-సప్తమి-పుష్యమి-అన్నప్రాశన,ధనస్సు-రాజ ఉదయం.10.43లకు- వ్యాపార,క్రయ, విక్రయములు,మకరం-ర పగలు.12.51లకు-గర్భాదాన,మిథునం-ర రాత్రి.10.00లకు.

## కార్తీక మాసం-14-11-2023 నుండి 12-12-2023వరకు-

## ఆగష్టు-2023

4వతేది-సంకటహార చతుర్థి.
14వతేది-మాసశివరాత్రి.
15వతేది-స్వాతంత్ర్యదినోత్సవం.
20వతేది-రాయలసీమలో నాగుల చవితి.
21వతేది-గరుడపంచమి.
22వతేది-శ్రావణ మంగళ గౌరీవ్రతం
25వతేది-వరలక్ష్మీవ్రతం.
30వతేది-రాఖీ పండుగ.
31వతేది-జంధ్యాల పూర్ణిమ.

## సెప్టెంబరు-2023

3వతేది-సంకటహార చతుర్థి
6వతేది-శ్రీకృష్ణాష్టమి
7వతేది-గోకులాష్టమి
13వతేది-మాసశివరాత్రి.
14వతేది-పోలాల అమావాస్య
18వతేది-వినాయక చతుర్థి.
20వతేది ఋషి పంచమి.
26వతేది-అనంత పద్మనాభుని వ్రతం
29వతేది-ఉమామహేశ్వరవ్రతం.
30వతేది మహాలయ అమావాస్య.

అక్టోబర్-2023.

2వతేది-సంకటహార చతుర్థి. మహాత్మాగాంధీ జయంతి.
13వతేది మాసశివరాత్రి.
14వతేది- మహాలయ అమావాస్య.
ఆశ్వయుజమాసము ప్రారంభం.

ఆశ్వయుజమాసం

15వతే-దేవీ నవరాత్రులు ప్రారంభం.
16వతేదీన-చంద్రదర్శనము.
18వతేదీ-తులా సంక్రమణం పగలు. 3.08 లకు తులాకావేరి స్నానము.
18వతేది-శ్రీవారి గరుడోత్సవం.
22వతేది-దుర్గాష్టమి.
23వతేది-మహానవమి. విజయదశమి
31వతేది-అట్లతద్దె.

# ఎందరెందరో బ్రాహ్మణ స్వాతంత్ర్యసమరయోధుల త్యాగఫలం మన స్వాతంత్ర్యం.





ఇపుడు అన్ని విషయాలలో మనం అధైర్యపడతాం కానీ,స్వాతంత్ర్యపోరాటంలో ముందుండి ఉద్య మాన్ని నడిపించినవారిలో బ్రాహణులే ఎక్కువ. బ్రాహ్మణులు మేధావులు. వారే ఉద్యమాన్ని చేపడితే మనం కూడా వారి అడుగుజాడల్లో నడవాలని ఇతరులంతా భావించి వారితో జతకట్టారు. అయితే ఈ సావతంత్ర్యపోరాటంలో బ్రాహ్మణుల త్యాగాలు మరవలేనిది. స్వాతంత్ర్యపోరాటంలో అనేకనేకమంది వారి ఆస్తులు,మాన ప్రాణాలు,ఎన్నో మానాభిమానలను కూడా పట్టించుకోలేదు. పోరాటంలో వారి కుటుంబాలను త్యజించినవారు





అనేకమంది ఉన్నా రు. చరిత్రపుటల్లో ఎక్కినవారు కొందరే. ఎంతోమంది బ్రాహ్మణసామాజికవర్గం వారు ఉన్నారు.స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొన్న వారిలో మన చరిత్రలో పేర్కొన్నవారు జాతీయపతాక ఆవిష్కర్త పింగళి వెంకయ్య,టంగుటూరి ప్రకాశంపంతులు(ఆంధ్ర కేసరి),వీరిద్దరు పేర్లు మాత్రమే ఆంధ్రప్రదేశ్ నుండి ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రం నుండి కూడా సరోజినినాయుడు,పి.వీ.నరసింహారావు,కాళోజీ ఈ ముగ్గురు పేర్లే పొందుపరిచారు. గ్రామ,పట్టణస్థాయిలో,జిల్లా,రాష్ట్రస్థాయిల్లో ఎందరెందరో బ్రాహ్మణులు త్యాగాలు చేసినవారు ఉన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు స్వాతంత్ర్యసమరయోధుల సంఘానికి నాయకులుగా ఉన్నవారు



వర్గాలు,కులాలు వారిగా వారు శిఫారసు చేసినవారికే స్వాతంత్ర్యసమరయోధుల పెన్షన్లు, స్థలాలు పొందినవారు అన్యులే అధికం.

అందుకే ఇటీవల కొత్తగా “స్వాతంత్ర్యసమరంలో పోరాడిన ముస్లీంయోధులు”అనే పుస్తకంను ఈతరం ముస్లీంలు ప్రచురించి తెలంగాణ,ఆంధ్రాలో ప్రతి నియోజకవర్గంలో ఆవిష్కరించారు. దీనికి కారణం చరిత్రపుటల్లో వారు పేర్కొన్న పేర్లు లేవు. ఇంతటి దౌర్భాగ్యం మన తెలుగురాష్ట్రాల్లోనే జరిగిందో,లేక దేశవ్యాప్తంగా జరిగిందో తెలియదు. బ్రిటీష్‌వారికి ఎదురొడ్డి కాల్చరా అంటూ తన గుండెను చూపిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు,స్వాతంత్ర్య అనంతరం ముఖ్యమంత్రి పదవి చేపట్టినా కడుబీదరికంలో మరణించారు. ఆయన లాయర్ కోట్లాది రూపాయలు ఆర్జించినా ఆయన ఆస్తి మొత్తం ప్రజాసేవకే కర్చుచేసారు.ఆయన వారసులు వీధినపడ్డారు.ఆయన స్వస్థలం ప్రకాశంజిల్లా టంగుటూరైనా,ప్రభుత్వపరంగా ఆయనకు జ్ఞాపకంగా ఏమీ చేయలేక పోయింది.ఇక పింగళివెంకయ్య జాతీయ జెండా రూపశిల్పి ఆయనజీవితం కడు బీదరికంతోనే ముగిసింది. ఆయన కూతురు మొన్నమొన్నటివరకు గుడిమెట్లపై అడుక్కుతిన్నది. ఇటీవలే ఈమె కాల్గం చేసింది.

పి.వీ.నరసింహారావు స్వతహాగా ఆస్తిపరుడు.తెలంగాణలోని వంగర ఆయన స్వస్థలం.ఆయన కాంగ్రెస్‌కు అలుపెరగని సేవ చేసినా,ఆయన మరణం తర్వాత ఢిల్లీలో ఛితిని కాల్చకుండా, దిక్కులేని శవంగా హైదరాబాద్‌కు పంపితే,ఆయన శవం కాలిందీ లేనిదీ గమనించకుండా కాల్పుజరిపిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే చెందింది. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు పి.వీ కుమార్తెను టి.ఆర్.యస్ పార్టీలోకి ఆహ్వానించి సురభి వాణికి యం.యల్.సి.పదవినిచ్చారు. ఇక కాళోజీని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనకు సముచిత గౌరవం ఇవ్వడం వల్ల ఆయన కుటుంబీకులు గౌరవంగా బ్రతకుతున్నారు.

త్యాగాలు చేయడమే బ్రాహ్మణులకు తెలిసింది. వారు నమ్మిన సిద్ధాంతాలని ఎంతవరకైనా పోరాడే పటిమ వారికున్నది. ఇప్పటి బ్రాహ్మణ కులపెద్దలకుగానీ,కులసంఘాల నాయకులకు ఇవేం పట్టడం లేదు. వారి స్వార్ధమే వారికి పడుతున్నది. త్యాగాలు,ధైర్యాలు,వితరణలు ఏవీ ఇప్పటి జనరేషన్‌కు పట్టడంలేదు. మనం భవిష్యత్తులో స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొన్న బ్రాహ్మణులనే వీటికి గుర్తుగా తలచుకోవాలి కాబోలు!! - ఓరుగంటి మల్లిక్.

**అనర్థానికి మూలహేతువు పక్షపాతమే.**

# నిజ శ్రావణం ఎప్పుడు మొదలవుతుంది?

ఈ యేడాది అధిక శ్రావణం వచ్చింది. అధిక మాసం క్షయమాసం అంటారు. అధిక మాసంలో పూజలు తగదని పెద్దలు చెబుతారు.అధిక మాసం అనుష్ఠానాలకు,జపతపాలకు విశిష్టమైనది. యథాశక్తి దాన ధర్మాలు,సంతర్పణలు చేయడం మంచిది. పితృకార్యాలు మాత్రం యథావిధిగా నిర్వహించాలని శాస్త్రంచెబుతోంది. కానీ నిజమాసంలో జరిగే పూజలు,నోములేవీ అధికమాసంలో నిర్వహించరు. అందుకే మంగళగౌరీ వ్రతం ఆచరించేవారు,శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేసేవారు నిజశ్రావణంలోనే చేస్తారు. అధికమాసాన్ని అస్సలు పరిగణలోకి తీసుకోరు.పండుగలన్నీ నిజ శ్రావణంలోనే వస్తాయి. శ్రావణమాసంలో మంగళగౌరీ వ్రతం చేసేవారికోసం ఈ ఏడాది నాలుగు మంగళవారాలు (ఆగష్టు 22,29,సెప్టెంబర్ 4,11వతేదీ లందు మాత్రమే చేసుకోవాలి.శ్రావణ శుక్రవారం ఆగష్టు 25వతేదీన వచ్చింది.

నిజ శ్రావణమాసం జులై 18 నుండి ఆగష్టు 15వతేదీ వరకు ఉంటుంది. శ్రావణం వచ్చిందంటే ప్రతి ఇంట్లోనూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది. ఉదయం,సాయంత్రం పూజాది కార్యక్రమాలు జరుగుతుంటాయి. హిందూ సనాతన ధర్మం ప్రకారం శ్రావణ మాసానికి ఎంతో విశిష్టత ఉంది. హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రావణాన్ని అత్యంత పవిత్రమైన నెలగా పరిగణిస్తారు. తెలుగు సంవత్సరంలో ఐదో నెల శ్రావణం నక్షత్రంలో కలిసిన రోజు కాబట్టి ఈనెలను "శ్రావణం" అంటారు.

తెలుగు పంచాంగం ప్రకారం జులై 18వతేదీ నుంచి శ్రావణ మాసం మొదలు కానుంది. ఈ సంవత్సరం అధికమాసం కావడం వల్ల మొదలై సెప్టెంబరు 15వరకు ఉంటుంది. దక్షిణాయణంలో వచ్చే అత్యంత విశిష్టమైన నెల శ్రావణం. ఈనెలలో లక్ష్మీ ఆరాధన,గౌరీ ఆరాధనతో పాటు శివారాధన అత్యంత పుణ్యఫలం అని భావిస్తారు భక్తులు.

***ఈసారి శ్రావణంలో వచ్చే పండుగల వివరాలు-***

**ఆగష్టు 20వతేది**-రాయలసీమలో నాగులచవితి., **ఆగష్టు-21వతేది**-నాగపంచమి,గరుడపంచమి, **ఆగష్టు-22వతేది**-శ్రావణ మంగళగౌరీ వ్రతం, **ఆగష్టు-24వతేది**-దూర్వాష్టమి, **ఆగష్టు-25వతేది**-వరలక్ష్మీవ్రతం, **ఆగష్టు-30వతేది**-రాఖీ పౌర్ణమి, **సెప్టెంబర్-6వతేది**-శ్రీకృష్ణజన్మాష్టమి, **సెప్టెంబర్-7వతేది**-గోకులాష్టమి, **సెప్టెంబర్-14వతేది**-పోలాల అమావాస్య.

**శ్రావణం శివుడికి ప్రీతికరం-**

శ్రావణం అంటే కేవలం అమ్మవారి పూజలు,నోములు మాత్రమే కాదు. పరమేశ్వరుడికి కూడా అత్యంత ప్రీతికరమైన మాసం. శ్రావణమాసంలో వచ్చే ప్రతి సోమవారం శివపూజ తప్పనిసరిగా చేయాలంటారు పండితులు. ఈనెలలో ఎన్నో మంచిరోజులు,విశిష్ట పండుగలు ఉండడం వల్లే శుభకార్యాలు ఎక్కువగా శ్రావణంలో నిర్వహిస్తారు.

## వేదవ్యాస పాఠశాలలో తల్లులకు గౌరవం



కోళీకోడ్ వేదపాఠశాలలో మాతృ పూజ యొక్క సుందర దృశ్యం ఇది. తల్లులను గౌరవించడానికి మరి యు తల్లులపట్ల పిల్లలో గౌరవాన్ని పెంపొందించడానికి ఆరోగ్యకర మైన పద్ధతి.మనపాఠశాల ల్లోకూడా పాటించమని పాఠశాల యాజమాన్యాలకు చెబుదాం!

## ప్రభాస్ 'కల్కి'సినిమాలో చాగంటి ఆడియో!

ప్రముఖ పాన్ ఇండియా నటుడు ప్రభాస్ తను నూతన చిత్రం **'కల్కి'**లో ఒక నెటిజన్ ఎడిట్ చేసిన వీడియో వైరల్ అవుతున్నది విష్ణువు అవతారం కల్కి గురించి ప్రముఖ ప్రవచనకర్త **చాగంటి కోటేశ్వరరావు మాట్లాడిన మాటలను సినిమాల వీడియోలను కలిపి యాడ్ చేశారు.** ఆ ఎలివేషన్లతో గూస్‌బంప్స్ వస్తున్నా యని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

**మానవుడు తాను దుర్బలుడను అనుకోవడమే మహాదోషం.**



బ్రహ్మగర్జన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత. చిత్రంలో కేవీ రమణాచారి, వేణుగోపాలచారి తదితరులు

# విజయవంతమైన తెలంగాణ 'బ్రహ్మగర్జన'

హైదరాబాద్‌లోజులై 9వతేదీన జరిగిన **"బ్రహ్మగర్జన"** మహాసభ విజయవంతమైంది. 2014లో ఉభయ తెలుగురాష్ట్రాల బ్రాహ్మణులను **"బ్రహ్మగర్జన"**పేరుతో దేశంలోనే తొలిసారి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవాసంఘసమాఖ్య ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శిగా ఉన్న కోటశంకరశర్మ సారధ్యంలో ఘనంగా జరిగింది. ఇన్నాళ్ళకు ధైర్యంగా తెలంగాణలో బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు జగన్మోహన్‌శర్మ ఆధ్వర్యంలో జరగడం గొప్ప విశేషం. బ్రాహ్మణుల్లో ప్రతి వ్యక్తీ మేధావే,తానో గొప్పవాడిగా అభివర్ణించుకుంటాడు, తోటి బ్రాహ్మణుడిని గౌరవించని వాతావరణంలో ఉన్నా,ఎందరెందరో బ్రాహ్మణుల్ని ఏకత్రాటిపై చేర్చి సభను విజయవంతంగా చేసిన అందరికీ **"యజ్ఞోపవీతం"** తరుపున ధన్యవాదాలు తెలుపుతోంది. ఎందుకంటే ఈ సభ ఏమాత్రం ఫెయిల్ అయితే బ్రాహ్మణుల పరువు బ్రాహ్మణులే తీసుకున్నట్లే గాక,అన్యకులస్థుల్లో మన పరువు పోయేది. అగ్రవర్ణాలలో గౌరవప్రదంగా ఇంకా ఉన్న సామాజికవర్గం **"బ్రాహ్మణ కులమొక్కటే"**. బ్రాహ్మణులకు,ఆస్తిపాస్తులు లేకున్నా,అధికార హోదాలు లేకున్నా, ఇంట్లో పచ్చడిమెతుకులు తింటున్నా,ఒంటిపై చొక్కా లేకున్నా మనల్ని సమాజం గౌరవిస్తున్నదంటే కేవలం మన పూర్వీకులవల్లే. మన తాతతండ్రులు మనకు ఆస్తిపాస్తులు ఇవ్వకున్నా,సామాజానికి ఇచ్చిన సంస్కారాన్నిబట్టే. అది పదికాలాలపాటు మన భావితరాలకు ఇవ్వాల్సినది మనం సమాజానికి ఆదర్శప్రాయులుగా ఉంటే చాలు. అన్యకులస్థులతోటి మనం సోషలిజంఅంటూ వారితో అన్నిట్లో పాల్గొంటే మన పరువునే కాదు, భావితరాలకు అభించే గౌరవాన్ని మనం కోల్పోయేలా చేయడమన్నది మనం ఎప్పటికీ చేయకూడదు.

ఈ సభకు పరిషత్ అధ్యక్షులు కె.వి.రమణాచారి,వేణుగోపాలాచారి,తెలంగాణాలో ఉన్న అనేక బ్రాహ్మణ సంఘ నాయకులు,ప్రతినిధులు అంతేగాక పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,వివిధ బ్రాహ్మణసంఘాల నాయకులు కలవడం ఆనందాన్నిచ్చింది. కానీ ఆంధ్రప్రదేశ్ ఈ స్థాయిగల సభను నిర్వహించే నాయకుడు ప్రస్తుతం ఎవరూ లేరనే చెప్పాలి. రాష్ట్రస్థాయి సంఘాలు ఎన్ని ఉన్నా, నిరుపయోగమే. అభిమానం,ఎదుటివాడ్ని గౌరవమిచ్చే పరిస్థితి లేకపోగా,ద్వేషభావం ఇక్కడ ఉంది. దీన్ని సరిచేసుకోగలిగితే ఇలాంటి సభలు నెలకొకటైనా జరిపే సత్తా లేకపోలేదు. బి.ఆర్.యస్ పార్టీ నాయకురాలు కవిత హాజరైన ఈసభలో ఆమె ప్రసంగం అలరించింది. తెలంగాణ ఉద్యమంలో బ్రాహ్మణోత్తములెందరో కలిసిరాబట్టే తెలంగాణరాష్ట్రం సాధించుకోగలగామని ఆమె తెలిపారు. ఈసభకు కొందరు మనవార్రై,ఆమె హాజరు, ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేయడం శోచనీయం. ఆమె మన సామాజికవర్గానికి గౌరవాన్ని మనం ఎన్నటికీ మరిచిపోరాదు. వేలాదిమంది హాజరైన బ్రాహ్మణ మహాసభకు ఆమె హాజరై మాట్లాడ్డం రాజకీయపార్టీ నేతగానే కాకుండా మనపై ఉన్న గౌరవ భావంతో వచ్చినట్లుగా మనం భావించాలి. మనలో ధైర్యంచేసి సాహసకృత్యమైన కార్యక్రమం జరపాలనుకున్న వ్యక్తికి కుదిరితే ప్రోత్సహించి, సహకరించగలగాలి. విమర్శించడం చేతగానివాడు చేసే పని. ఆ లిస్టులో నేను ఎందుకుండాలి. మనం ఓచెయ్యివేస్తే పోలే అని ఉత్సాహం పాల్గొని మన గౌరవాన్ని మరింత ఇనుమడించుకుందాం.

**ఆయుధం కంటే ధైర్యం గొప్పది.**

# బ్రాహ్మణ సమస్యలపై సి.యం.కి వినతి పత్రం అందజేసిన జ్వాలాపురం శ్రీకాంత్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ ఇటీవల జగన్ పాల్గొన్న సభలో బ్రాహ్మణ వేద,పురోహిత,బ్రాహ్మణ మిత్ర,దేవాదాయ శాఖ పాలకవర్గంలో ఒక స్థానం వంటి వాటిని పొందేలా తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో మొదటగా బ్రాహ్మణ పిల్లలకు **జగన్న వేద అభ్యాస పథకం** ఏర్పాటు చేయాలని దీనిద్వారా బ్రాహ్మణ సామాజికవర్గం వారికి **"అమ్మవడి"**పథకం వర్తింపజేయాలని కోరారు.రెండవదిగా.**జగనన్న పురోహిత మిత్ర పథకం** ఏర్పాటు చేసి,మూధమి కాలంలో వారికి ఆర్థికంగా సహకరించాలని, మూడవది. **జగనన్న బ్రాహ్మణమిత్ర పథకం** ఏర్పాటు చేసి, 45సంవత్సరాలకు మించిన మహిళలకు వార్షికంగా రూ. 15వేల ఆర్థిక సహాయం అందించాలని,అలాగే బ్రాహ్మణ అర్చకులలో ఒకరికి రాష్ట్రంలోఉన్న దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాలలో ఒక బ్రాహ్మణిడ్ని ధర్మకర్తల మండలిలో సభ్యునిగా నియమించేలా చర్యలు తీసుకోవాలని, **జిల్లాకు 5మంది బ్రాహ్మణ నాయకులను ఎంపికచేసి వారిద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు తిరిగి ప్రభుత్వ పథకాలు,వాటి నిర్వహణ,ఎంపిక వంటి విషయాలపై అవగాన కల్పించేందుకు,వారిని నియమించాలని వినతిపత్రంలో కోరారు.** మనుగడలేని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలని మాత్రం వినతిపత్రంలో పేర్కొనలేదు.ఈ ప్రభుత్వంలో ఇద్దరు అసమర్ధులను కార్పొరేషన్ చైర్మన్‌లగా నియమించిన కారణంగా బ్రాహ్మణులకు ఎలాంటి సహాయం చేయలేకపోయామని ముఖ్యమంత్రికి తెలిపిఉంటే బాగుండేది. జగన్ ప్రభుత్వం ఐదేళ్ళకు దగ్గరపడుతున్న సమయంలో ఒక్కరైనా జగన్‌ను కలిసి వినతిపత్రం అందజేసినందుకు శ్రీకాంత్‌ను బ్రాహ్మణులు అభినందిస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ అర్చకులకు శుభవార్త!

ఆంధ్రప్రదేశ్‌లో రూ.5లక్షల లోపు ఆదాయం ఉండే ఆలయాల నిర్వహణ ఆ అర్చకులకే చెందుతుందని జగన్ ప్రభుత్వం ప్రకటించడమే,ఉత్తర్వులు కూడా ఇచ్చింది. ఈ దేవాలయాలకు పాలకమండలి ఏర్పాటు చేయరు. కార్యనిర్వాహణాధికారిని కూడా నియమించరు.ఈ ఆలయాల నిర్వహణ భాధ్యతను ఆయా ఆలయాల వంశపారంపర్య అర్చకులు లేదా ఏదైనా ఆలయాల నిర్వహణ కమిటీలకు అప్పగిస్తుంది. వచ్చే ఐదేళ్ల కాలానికి ఆ ఆలయాలకు దేవాదాయ శాఖ ట్రస్టుబోర్డు ఏర్పాటుతోపాటు కార్యనిర్వాహణాధికారిని నియమించబోమని గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ నిర్ణయం ముఖ్యమంత్రి తన మంత్రి మండలి సమావేశంలోనే నిర్ణయించారు. ఆయా ఆలయాలు దేవాదాయశాఖ చట్టం సెక్షన్ 57,65 నిబంధనల ప్రకారం దేవాదాయ శాఖకు గతంలో ప్రభుత్వ వద్ద తీసుకున్న నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. కొత్తగా ఆలయ నిర్వహణ బాధ్యత పొందేవారు ఆలయ సంప్రదాయాల మేరకు పూజాకార్యక్రమాలు చేయాలి. అన్నిరకాల సంప్రదాయాలు కచ్చితంగా పాటించాలి. దేవాదాయ శాఖ కమీషనర్ అనుమతి లేకుండా ఆ ఆలయంలో కొత్త ఉద్యోగ నియామకాలు చేపట్టరాదు. ఆలయ భూములు,స్వామి వారి నగలు వంటి స్థిర ఆస్తులను అమ్మడం లేదా మార్పిడి చేయడం,తాకట్టు పెట్టడం వంటివి చేపట్టకూడదు.మూడేళ్ల కాలపరిమితికి మించి ఆలయ భూములను లేదా షాపులను లీజుకు ఇవ్వకూడదు. ఆలయం పేరిట ఇప్పటికే ఉన్న బ్యాంకు డిపాజిట్లను కమీషనర్ అనుమతి లేకుండా నగదుగా మార్చకూడదు. ఈ వ్యవహారాలలో ఏమైనా తప్పిదాలు గుర్తిస్తే సంబంధిత నిర్వాహకులపై దేవాదా శాఖ చట్ట ప్రకారం తగిన చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.

**మీ అమ్మాయి/అబ్బాయి వివాహం గురించి 'యజ్ఞోపవీతం" వివాహబంధంలో ప్రకటన ఇచ్చి ఓ కుటుంబీకుల్ని చేయండి!**

చిన్నతప్పును కూడ నిర్లక్ష్యం చేయకూడదు.



# లోకహితం కోరేవాడు "పురోహితుడు"

డా.కె.అరవిందరావు,
విశ్రాంత ఏ.పి.పోలీస్ డైరెక్టర్



పురమునకు హితం చేయువాడు పురోహితుడు అని మనం సాధారణంగా భావిస్తుంటాం. కాని సంస్కృత వ్యాకరణం ప్రకారం అరంథం వేరుగా ఉంది. సంస్కృతంలో **పుర:** అనే పదానికి **'ముందు'** అని అర్థం. **'ధా'** అనే ధాతువు ధరించడం, పోషించడం, ఉంచడం అనే అర్థాల్లో వాడబడుతుంది. ఈ రెండు పదాలూ కలిసి పురోహిత అనే పదం ఏర్పడుతుంది. ఇక్కడ **'ధా'** అనే సంస్కృత ధాతువుకు **'హిత'** అనే రూపం వచ్చి, **"పురోహిత"**గా మారుతుంది. శబ్దకల్పద్రుమము అనే సంస్కృత నిఘంటువులో పురోహితుడు అనే పదానికి అర్థాన్ని రెండు విధాలుగా చెప్పారు. **1.పుర: దృష్టాదృష్టఫలేషు కర్మను ధీయతే= ఆరోప్యతే య: – దృష్టములు (ఇహలోక), అదృష్టములు (పరలోక) ఫలాన్ని ఇచ్చే కర్మల్ని నిర్వహించడానికి ముందు నిలపబడినవాడు. 2.**మనం **పూజల్లో చెప్పుకునే 'యో దేవానాం పురోహిత:,పూర్వో యో దేవేభ్యో జాత:' అనే వాక్యానికి భాష్యంలో పుర: = అగ్రే, హిత: = హితకారీ అని చెప్పారు. అంటే ముందుగానే హితము చేయువాడు, లేదా ముందుండి హితము చేయువాడు. ముందుగానే హితము చేయువాడు అని అర్థం చెప్పుకుంటే పరమాత్మయే పురోహితుడు,సమస్త ప్రాణుల మేలు కొరకు జగత్తును సృష్టించినవాడు.**

యజ్ఞయాగాది కర్మలు,దానం మొదలైన కర్మలకు పుణ్యం అనేది ఫలమని శాస్త్రం చెబుతుంది. ఆకర్మల్ని సమర్థవంతంగా ,శాస్త్ర చెప్పిన రీతిలో చేయడానికి శాస్త్రం తెలిసిన వ్యక్తి అవసరం. ఆ వ్యక్తి పురోహితుడు. అన్ని వైదిక,స్మార్త కర్మల్లో,శాంతి–పౌష్టిక కర్మల్లో ముందుండి చేయించేవాడు. పెళ్ళికి వెళ్ళేటప్పుడు పురోహితుణ్ణి ముందు పెట్టుకుని నడపడం ఆచారం. పూర్వకాలంలో రాజులు యుద్ధానికి వెళ్ళేటప్పుడు కూడా పురోహితుడు ముందు నడుస్తుండగా సైన్యం వెనుక నడిచేదట. శత్రు రాజు యొక్క పురోహితుడు కూడా అలాగే ముందు నడిచేవాడు. పురోహితులిద్దరూ రాజులకు ఆశీర్వచనాలిచ్చి వెనక్కు మళ్ళిన తర్వాత రాజులు యుద్ధాలు చేసుకునేవారట. మరొకచోట – పుర: ఆదావేవ హితం = మంగళం యస్మాత్ – ఎవడి ద్వారా మనకుఆదిలోనే మంగళం ఆదిలోనే మంగళం లభిస్తుందో అతడు – అని అర్థం చెప్పారు. దేవతలకు అగ్ని పురోహితుడు. రాక్షసులతో యుద్ధం చేసేటప్పుడు అగ్ని నడిచేవాడట.

మహాభారతంలో (ఆదిపర్వం–చైత్రరథపర్వం) పాండవులు లక్క ఇంటి నుండి తప్పించుకున్న తర్వాత చిత్రరథుడు అనే గంధర్వునితో అర్జునుడు యుద్ధం చేయవలసి వస్తుంది. అర్జునుడు యుద్ధంలో గెలిచాడు. '**నా శక్తి తెలిసి ఉండి ఎందుకు యుద్ధానికి వచ్చావు**" అని గంధర్వుణ్ణి అడిగాడు. **"క్షత్రియులై ఉండి పురోహితుడు మీ ముందు నడవలేకపోవడం వల్ల నేను మీపై యుద్ధానికి వచ్చాను"** అన్నాడు. ఆ తర్వాత వారిద్దరూ మంచి మిత్రులవుతారు. ఈ సందర్భంలో వ్యాసుడు పురోహితుని ప్రాధాన్యాన్ని గూర్చి చెప్పాడు. **రాజైన వాడికి వేదాధ్యయనం చేసిన పురోహితుడు సలహాదారుగా ఉండాలని వ్యాసుడు వెల్లడించాడు.** రాజులే కాక సామాన్యులు కూడా చాలామంది ఏదో ఒక పురోహితుణ్ణి కుల పురోహితుడిగా ఉంచుకోవడం ఆచారంగా వచ్చింది. ***<u>పురోహితుడి లక్షణాల్ని గూర్చి ఇలా చెప్పారు-</u>***

***పురోహితో హితో వేదస్మృతిజ్ఞ: సత్యవాక్ శుచి: । బ్రహ్మణ్యో విమలాచార: ప్రతికర్తా పదాం ఋజు:॥***

హితాన్ని కోరేవాడు వేదాన్నీ,స్మృతినీ తెలిసినవాడు,సత్యం పలికేవాడు,బాహ్య,అభ్యంతర (శరీరము,మనస్సు) శుచి కలవాడు,పరిశుద్ధమైన నడవడిక కలవాడు. ఆపదలకు (సమస్యలకు) ప్రతిక్రియను సూచించేవాడు,ఋజు (ఉన్నది ఉన్నట్లుగా చెప్పే) స్వభావం కలవాడు అని అర్థం. పై శ్లోకంలో స్మృతి అనే పదానికి రామాయణం,భారతం ధర్మశాస్త్రాలు అని అర్థం. ఒకప్పుడు పౌరోహిత్యం ఎంతో గౌరవప్రదమైన పని. సుమతీ శతకకారుడు ఇలా అన్నాడు.

**అప్పిచ్చువాడు వైద్యుడు, ఎప్పుడు ఎడతెగక పారు యేరును ద్విజుడున్, చొప్పుబడకున్నట్టి యూరు చొరకుము సుమతీ!**

అప్పిచ్చునాడు,వైద్యుడు,నీరు పారే యేరు,ద్విజుడు (పురోహితుడు) ఉన్న ఊర్లో ఉండి కాని లేని ఊర్లో అడుగుపెట్టవద్దు అని అర్థం. పురోహితుడు ఒకప్పుడు గ్రామానికంతటికీ ఆదర్శప్రాయుడిగా ఉంటూ వారికి ధార్మిక విషయాల్లో మార్గదర్శకుడిగా ఉండేవాడు. కాలక్రమేణా పురోహితులు గ్రామాన్ని వదలి పట్టణాల బాట పట్టడం వల్ల గ్రామాల్లో ధార్మిక శూన్యత ఏర్పడింది. భారతీయ సంస్కృతి పూర్తిగా మాయమై ఇతర సంస్కృతులు విస్తరించాయి. పట్టణాల బాట పట్టిన పురోహితుడికి ధన సంపాదన

మిగతా ప్రక్క పేజీలో ...

విజ్ఞానం వల్లనే ఆత్మసాక్షాత్కారం సాధ్యం.

12వ పేజీ తరువాయి..



కొంత ఉన్నా,ఇదివరలో ఉన్న గౌరవాన్ని కోల్పోయాడు. ఇంట్లో కరెంటు సమస్య ఉన్నప్పుడు ఒక ఎలక్ట్రీషియన్‌ను, కుళాయి సమస్య ఉన్నప్పుడు ప్లంబర్‌నూ పిలిచినట్లు ఏదో ఒక పూజా సమయంలో ఒక పురోహితుణ్ణి పిలవడం ఆ పూజను ఒక తంతుగా జరపడం చూస్తున్నాం. పురోహితుడు కూడా ఈ కొత్త పాత్రలో ఒదిగిపోయాడు. ఎంతో కొంత ఎక్కువ ధనం సంపాదిస్తున్నా ప్రజలకు సంస్కారాన్ని బోధించలేని స్థితిలో ఉన్నాడు. మళ్ళీ గౌరవం తిరిగి పొందాలంటే తన విజ్ఞానాన్ని పెంచుకోవడం ఒకటే మార్గం.

పాతకాలం పురోహితులకు చాలామటుకు సంస్కృతజ్ఞానం ఉండేది. రామాయణం,భారతం,పురాణాలు తెలిసి ఉండటం వల్ల ప్రజల ధార్మికసమస్యల్ని తీర్చగలిగేవాడు. ప్రజల్ని నీతి మార్గంలో నడపగలిగే వాడు. అవి తెలియక పోవడం వల్ల ఏదో అరగంట కార్యక్రమం చేసి వెళ్ళే పనివాడుగా మారాడు. ఒకప్పుడు వాస్తుశాస్త్రం,ఆయుర్వేదం,జ్యోతిషం మొదలైనవి కూడా కొంతవరకూ తెలిసి ఉండేది. ఈ విషయాల్లో గ్రామంలో ఎవరికి ఎలాంటి అవసరాలు వచ్చినా వాటిని తీర్చే విజ్ఞానం ఉండేది. గొప్ప ధనికుడు కాకపోయినా గౌరవం పుష్కలంగా ఉండేది. ఇప్పుడు కూడా వీటిని నేర్చుకుంటే పూర్వంలాగే గౌరవాన్ని పొందగలడు. తమ వృత్తి ఎంత పవిత్రమైనదో తెలుసుకుంటే పురోహితులు,అర్చకులు ఆత్మవిశ్వాసంతో పనిచేయగలరు.

పురోహితుడా జీవనాధారాన్ని చెప్పకుండా అతను కేవలం లోకహితం చేయాలని చెప్పలేం. ప్రభుత్వాలు దేవాలయాల సొమ్ము నుండి ఇతర మతాలకు డబ్బు ఇస్తున్నాయి. కానీ అర్చకులకు ఇవ్వడం లేదు. ధర్మశాస్త్రాలు పరిగ్రహం అనేదాన్ని అనుమతిస్తాయి. అంటే పురోహితుతు/అర్చకులు ఇతరుల నుండి ధనాన్ని గ్రహించవచ్చు అని అర్థం. దీనికి ఒక వ్యవస్థ అంటూ లేదు. కొన్నిచోట్ల మార్కెట్లో కూరగాయల బేరంలాగానే పురోహితుడితో వ్యవహరిస్తూ అతనికి గౌరవస్థానం ఒవ్వడం లేదు. దీనితో అతని ఆత్మగౌరవం కూడా దెబ్బతింటోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని పురోహిత సంఘాలు తమ సేవలకు సరైన ప్రతిఫలాన్ని ముందే నిర్ణయించి చెప్పడం గౌరవప్రదమైన మార్గం.ప్రజల హితంతో పాటు తన హితం కూడా పురోహితుడు ఆలోచించాలి.

ప్రజలు సామాన్యంగా పోలీసుల్ని,డాక్టర్లనూ తప్పు పట్టినట్లే పురోహితుల్ని కూడా తప్పు పడుతుంటారు. భక్తుల్ని సరిగా చూడడం లేదని,పళ్ళెంపై దృష్టి ఉంటుందనీ అంటుంటారు. ఇంతేగాక పురోహితుల్ని ఎగతాళి చేయడం,ప్రజలచే ఎగతాళి చేయించడం ఇతర మతాల వ్యూహంలో భాగమే. **మహాభారతంలో ఒక కథలో రాక్షసులు ఇలా అనుకుంటారు–**

***యే సంతి విద్యాతపసోపపన్నా: తేషాం వినాశ: ప్రథమం తు కార్య:***
***తేషాం వధ: క్రియతాం క్షిప్రమేవ తేషు ప్రణ ష్టేషు జగత్ ప్రణష్టం*** – (వన పర్వం – అధ్యాయం, 101,20-21)

ఎవరికైతే విద్య,తపస్సు ఉన్నాయో వారిపై మొదట దాడి చేయాలి. వారు తొలగిపోతే ప్రంపంచం మనదే – అని అర్థం. ప్రస్తుత భారతదేశంలో కూడా ఇలాంటి వాతావరణమే ఉంది. బ్రాహ్మణుల్ని,అందులోనూ పురోహితుల్ని ఎగతాళి చేయడం,వారిని కించపరుస్తూ సినిమాల్ని తీయడం చూస్తున్నాం. వీరు పక్కకు తప్పుకుంటే ఈ దేశం మనదే అనే వ్యూహంతో కొన్ని వర్గాలు పనిచేస్తున్నాయి. ఇట్టి పరిస్థితుల్లో మరింత గట్టిగా నిలబడడమే మన కర్తవ్యం. ఇంతటి సంక్లిష్ట వాతావరణంలో పనిచేస్తూ ధర్మాన్ని రక్షిస్తున్న అర్చకుల్ని రక్షించుకోవాల్సిన అవసరం హిందూ సమాజానికి ఉంది.

గ్రామాలు భారతదేశం యొక్క ఆత్మ అన్నాడు వివేకానందుడు. అలాంటి గ్రామాలు భారతీయ ఆత్మకు దైవం కావడం శోచనీయం. ఇదివరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా రెండు మూడు గ్రామాలకు కలిపి ఒక పురోహితుడుండేవాడు. **అలాంటి వ్యవస్థ పూర్తిగా నశించకుండా గ్రామాల్లో ధర్మాన్ని మళ్ళీ జీవింపజేయదానికి ప్రజల్ని ధార్మిక మార్గంలోకి మళ్ళించడానికి పీఠాధిపతులు,స్వామీజీలు ప్రయత్నించాలి.**

---

**ప్రతి బ్రాహ్మణునికి పవిత్ర యజ్ఞోపవీతం(జంధ్యం) ఎంత ముఖ్యమో,**
**"యజ్ఞోపవీతం"పత్రిక ప్రతి బ్రాహ్మణుని ఇంట అంతటి ప్రాధాన్యమైనది!!**

గురువాక్యాలపట్ల విశ్వాసం కలిగి ఉండాలి.

# ధీనత్వంలో ఝాన్సీలక్ష్మీభాయి వారసులు!



ఒకజాతిని ఉగ్రాతలూగించిన వీర మహిళ మన ఝాన్సీలక్ష్మీభాయి. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారిని బెంబేలెత్తించిన మహిళాశక్తి. ఈమె ధాటికి బ్రిటీష్ వారు తట్టుకోలేక పోయారు.ఒంటిచెత్తో విదేశీ ముష్కరులను ఎదిరించి చరిత్రలో నిలిచి పోయిన ధీరవనిత.పౌరుషానికి ప్రతీకగా,ధీరత్వానికి పట్టుగొమ్మగా,మాతృత్వానికి చిహ్నంగా భారతీయ బ్రాహ్మణ స్త్రీ ఎప్పటికీ గర్వంగా చెప్పుకొనే ఆదర్శ నారీమణిగా పేరుగాంచిన వీర వనిత వారసుల గురించి ఆగష్టు 15 స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మా పాఠకులకు తెలియజేస్తున్నాం,

యుద్ధం చేస్తున్నప్పుడు తన ఎనిమిదేళ్ళ కుమారుడ్ని కూడా వదలకుండా చీరకు కట్టుకుని గుర్రంపై తమతోపాటు రణభూమిలో కాలిడింది..ఝాన్సీలక్ష్మీభాయి కుమారుడు దామోదరరావు.. అమ్మ ప్రేమతోపాటు ఆమె ధీరత్వాన్ని సైతం ఆస్వాదించిన వీరపుత్రుడు, మరి ఇంతటి ఘన చరిత్రకు వారసుడు ఆ మహాసంగ్రామానికి ప్రత్యక్ష సాక్షి అయిన ఆ పిల్లాడు...అటు తర్వాత ఏమయ్యాడు?....

అసలు విషయం ఏమిటంటే...దామోదరరావు,ఆయన వారసులు ఎవరికీ తెలియని అతి సామాన్యుల్లా ఇండోర్(అహల్యానగర్)లో జీవితం గడిపారు.ఏ ప్రభుత్వమూ ఈ కుటుంబాన్ని,ఆమె అనుయాయులు కూడా పట్టించు కోని దుస్థితులో అద్దె గృహంలో నిరుపేద జీవితాన్ని గడిపింది. 2021 వరకు ఇండోర్లోనే కాలం వెళ్ళబుచ్చిన ఆ కుటుంబం అటు తర్వాత నాగపూరుకు మకాం మార్చారు. అక్కడ ఝాన్సీలక్ష్మీ ఆరవ తరానికి చెందిన పిల్లవాడు ఓ స్టాంపు వేర్ కంపెనీలో ఉద్యోగంచేస్తున్నాడు. తమ గొప్ప వారసత్వానికి గుర్తుగా ఆ ఇంట్లో పుట్టే ప్రతి బిడ్డ **పేరుతో చివర ఝాన్సీవాలే ఉంటుంది.** రాణి ఝాన్సీ లక్ష్మీభాయి మనవడికి మనవడి కొడుకు. అక్కడ ఆయనతో పాటు ఉన్నది ఆయన భార్య,ఇద్దరి పిల్లలు. చొక్కా వేసుకుని హుందాగా కనిపిస్తున్న వ్యక్తి ఆయన తండ్రి అరుణ్‌రావు ఝాన్సీవాలే..మధ్యప్రదేశ్ విద్యుత్ బోర్డులో అసిస్టెంట్ ఇంజనీరుగా పనిచేసి రిటైరయ్యారు. ఇండోర్ ధన్వంతరీ నగర్‌లో తన కష్టార్జితంతో ఆయన ఇల్లు కొనుక్కున్నారు. ఝాన్సీలక్ష్మీ కొడుకు దామోదర్ 1906 మే 20వతేదీన తన 57సంవత్సరాల వయసులో కన్నుమూసారు. ఆయన వారసుడు లక్ష్మణరావు బ్రిటీష్ వారు ఇచ్చిన 200రూపాయల ఫించనుతో జీవనం సాగించారు. స్వతంత్రం వచ్చిన తర్వాత **భారత ప్రభుత్వం అంతవరకు బ్రిటీష్‌వారు ఉండనిచ్చిన ఇల్లు ఖాళీ చేసే వరకు వదిలిపెట్టలేదు. తీవ్ర ఒత్తిడి తేవడంతో ఝాన్సీలక్ష్మీభాయి వారసులు ఉన్న ఇంటిని ఖాళీ చేసి ఇండోర్‌లోని పీర్‌గలీ ప్రాంతంలో అద్దె గృహంలోకి మారాల్సి వచ్చింది.**

ఒక మహారాణి,ధీరవనిత,స్వతంత్ర్య సమరయోధురాలు,చారిత్రక మహిళ,ఝాన్సీలక్ష్మీ వారసుడు ఒక దశలో కోర్టులో టైపిస్టుగా రోజువారి వేతనంపై పనిచేసిన గొప్ప వ్యక్తి ఆయన. ఏరోజు తిన్నారో,ఎన్నిసార్లు పస్తులు పడుకున్నారో, ఆ కుటుంబానికి..ఆ దేవుడికే తెలియాలి.. దుర్భర దారిద్ర్యాన్ని మోస్తూ..ఆయన 1959లో పరమపదించారు. ఆయన కొడుకు కృష్ణారావు ఇండోర్లోని ఒక మిల్లులో టైపిస్ట్‌గా కాలం వెళ్ళబుచ్చుతున్నారు. **ఆయనకు కేంద్ర ప్రభుత్వం,యు.పి ప్రభుత్వం కలిసి వంద రూపాయల పెన్షన్ అందజేసి**,జీవితమంతా చాలీచాలని సొమ్ముతో భారంగా గడిపిన కృష్ణారావు 1967లో కాలం చేశారు. ఆ కుటుంబానికి ఆ వంద రూపాయల ఫించన్‌తో కృష్ణారావు కొడుకు ఇంజనీరింగ్ చదివి మధ్యప్రదేశ్‌లో విద్యుత్ శాఖలో ఉద్యోగం సంపాదించుకున్న తర్వాత ఝాన్సీలక్ష్మీభాయి వారసుల జీవన ప్రమాణాలు కాస్త మెరుగుపడ్డాయి. తన కష్టార్జితంతో సొంత ఇల్లు సమకూరింది. ఝాన్సీ వీరోచిత పోరాటం తర్వాత ఆకుటుంబానికి మళ్ళీ సొంత ఇంట్లో నివాసం ఉండడం అయిదుతరాల నిరీక్షణ..దుర్భర జీవితాలు.. పట్టించుకోని సర్కార్లు..నోరు తెరచి అడగలేని ఆత్మాభిమానం.ఇవన్నీ ఆ గొప్ప కుటుంబం పాలిట శాపాలు అయినా, సింహం ఎప్పుడూ సింహమే. రాజకుటుంబం గౌరవంగానే బ్రతికింది. (వై.సురేష్‌మకుబార్,సెల్:9948546286)

భగవంతుడు కల్పవృక్షం వంటివాడు. త్రికరణశుద్ధితో మనమేదికోరితే అది ఆయన మనకు ప్రసాదిస్తాడు.

# నెల్లూరులో శ్రీజ్ఞానసరస్వతి స్మార్త వైదిక పాఠశాల ప్రారభం



నెల్లూరు ఆదిశంకర ధ్యానమందిరంలో గుండాపంతుల రామసుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో శ్రీజ్ఞానసరస్వతి స్మార్త వైదిక విద్యాపాఠశాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చక్రాలఆనందకుమార్,పారాశ్రీధర్‌శర్మ,శ్రీమతి ప్రత్యూషశర్మ,వంక హరి ప్రసాదరావు, తొండపి శ్రీనివాసులు,మల్లవరపు లక్ష్మీనరసింహారావు,కరణం సుబ్రహ్మణ్యం,గన్నవరం ప్రభాకరశర్మ,గిరిరాజు ప్రసాద్ ,నవీన్,కొత్తపల్లి జ్యోతిప్రసాద్, తంగిరాల వెంకటశ్రీకాంత్‌శర్మ తదితరులు పాల్గొనగా,రామాయణంమణిశంకరశర్మ,తేకూరురాజాశర్మ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్

హైదరాబాద్‌కు చెందిన రామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభావంతులైన పేద విద్యార్ధులకు శ్రీసరస్వతి విద్యాపథకంద్వారా ఉపకార వేతనములపంపిణీకి అర్హతగల విద్యార్ధులు తాము సూచించిన దరఖాస్తు ఫారంలను ఈ.మైల్ ద్వారా పంపుకోవాలనిట్రస్ట్ అడ్మినిస్ట్రేటర్ కామరాజు ఆదిత్య కోరుతున్నారు. పాలిటెక్నిక్,ఇంజనీరింగ్,గ్రాడ్యుయేషన్,పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోర్సులుచదువుటకు నిర్వహించే అర్హత పరీక్షలలో ఉత్తమ ర్యాంక్‌సాధించి,ఉన్నత ప్రమాణాలు కలిగినయూనివర్శిటీ,కళాశాలలో సీట్లు పొంది ఆర్థికంగా వెనుకబడినవారు మాత్రమే దరకాస్తు చేసుకోవాలని వారు కోరుతున్నారు. **వివరాలకు "యజ్ఞోపవీతం"కలర్ పేజీ 2లో చూసుకొని దరకాస్తు చేసుకోగలరు. మరిన్ని వివరాల కొరకు-7337252627ను సంప్రదించవచ్చు.**

## బ్రాహ్మణ వ్యవస్థపై "తరం"ది జనరేషన్ ట్యాగ్ లైన్‌తో లఘుచిత్రం





బ్రాహ్మణ వ్యవస్థపై **"తరం"** ది జనరేషన్ ట్యాగ్ లైన్‌తో నిర్మించే లఘు చిత్రంను యాదాద్రి భువనగిరిజిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జిబ్లిక్‌పల్లి గ్రామంలో జులై,9,10తేదీలయందు ప్రారంభమయ్యింది. ఈ చిత్రం తెలంగాణ బ్రాహ్మణసేవా సమితి, పాపన్న ప్రదీప్‌అన్న బ్రాహ్మణసేవాసంఘసమాఖ్య(ఆంధ్రప్రదేశ్) వారి సంయుక్త సంస్కారాలతో లఘు చిత్రం నిర్మాణం షూటింగ్ జరుగుతున్నది. తెలంగాణ బ్రాహ్మణసేవాసమితి రాష్ట్రఅధ్యక్షులు పోచంపల్లి రమణారావు ఇంటివద్ద గ్రామ పరిసరప్రాంతాలలో షూటింగ్ జరుపుకుంది. నాటి నుండి నేటి వరకుగల బ్రాహ్మణ వ్యవస్థపై నిర్మించే లఘుచిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుందని రమణారావు తెలిపారు. మణిశర్మ పతాకంపై కొల్లూరి రవికిరణ్ శర్మ నిర్మాణ సారధ్యంలో పీసీ ఆదిత్య దర్శకత్వంలో తాన సహాయం అందిచనున్నట్లు ఆయన చెప్పారు. ఈ లఘు చిత్రంలో హీరోగా దుర్భాకులసాయి,రఘు,అయ్యప్ప,కలసపాటి లక్ష్మీనారాయణ, కౌస్తుభ్, స్రవంతి,హర్షిత,రమణ తదితరులు నటిస్తున్నారు. షూటింగ్‌కు తొలుత శివపూజ చేసారు.

## విశాఖపట్నం 'హెల్ప్ ఎన్ హోప్'చారిటబుల్ విద్యార్థులకు ఆర్థిక సహాయం



కోటగిరి నిజామాబాద్‌జిల్లా కోటగిరిమండలంలోని శ్రీవివేకానంద ఉన్నత పాఠశాల యందు విశాఖకు చెందిన హెల్ప్ ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రామకృష్ణ సేవా సమితి వారి సౌన్యంతో 1వతరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అంద.ఏయడమేగాక,28మంది పేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనొ విశాఖ,శ్రీకాకుళం,విజయనగరం జిల్లాలో ఇదేరీతిలో ఉచితంగా పుస్తకాలు,ఫీజులు అందజేయడం జరిగిందని,తెలంగాణలో మొదటిసారిగా కోటగిరి మండల కేంద్రంలో ఇవ్వబడిందని సాయిరామ్ వినయ్ తెలిపారు.

**చిన్నపని కూడ చక్కగా చేయాలనే శ్రద్ధ ఉండాలి.**

# ఆంధ్రాలో అర్చకులకు,తెలంగాణలో వేదపండితులకు శుభవార్త!



ఆంధ్రప్రదేశ్‌లో అర్చకులకు తీపి కబురు అందించింది. వారికి ఉద్యోగ భద్రత కల్పించింది.వయసుతో నిమిత్తం లేకుండా,అర్చకులు వారి శరీరం సహకరించేంత వరకు అర్చకులుగా వారు తమ సేవలు చేయవచ్చునిపేర్కొన్నది. ఈ మేరకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇకపై అర్చకులకు పదవీ విరమణ లేకుండా దేవాలయంలో సేవ చేసుకోవచ్చు.



**తెలంగాణలో వేదపండితులకు 60ఏళ్ళకే పెన్షన్:-** వృద్ధులైన వేదపండితులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతినెలా ఇస్తున్న రూ. 2వేల 500ల గౌరవ భృతిని రూ. 5వేలకు పెంచింది. గతంలో 75సంవత్సరాలకు మించిన వేదపండితులకు మాత్రమే ఈ భృతి ఇచ్చేది. ఇపుడు 60ఏళ్ళు నిండిన వేదపండితులకు నుండి భృతి ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే వేదపాఠశాల నిర్వహణకు ఏటా రూ. 2లక్షల గ్రాంట్‌ను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# బ్రాహ్మణ సంఘ పదవికి యం.యల్.ఏ శిఫాసు!



ఏ.పి.బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యలోరాష్ట్ర కార్యదర్శి పదవికి కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూధనయాదవ్ శిఫారసు చేశారని పలువురూ గుసగుసలుగా చెప్పుకున్నారు. జులై 23వతేదీన కర్నూలు పట్టణంలో జరిగిన రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో దేవాదాయశాఖ ప్రభుత్వ సలహాదారు,పూర్వపు సమాఖ్య అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ శిఫసారసు మేరకు రాష్ట్ర ప్రస్తుత అధ్యక్షులు వెల్లాల మధుసూధన్‌శర్మ కనిగికి చెందిన సంగరాజు సాయి మనోజ్‌రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు ప్రకటించారు.



# తెలుగు పురోహిత్ అర్చక సదస్సు

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సంఘాలు కొత్తగా పుట్టుకొస్తున్నాయి.అందులో నూతనంగా తెలుగు పురోహిత్ అర్చక సంఘం జుల్లై 24వతేదీన తిరుపతిలో ఆవిర్భవించింది.వీరి సంఘంలోని సభ్యులకు పలురకాల ఆఫర్‌లు నెల నెలా రూ. 2వేలు ఇవ్వాలని, బ్రాహ్మణ పురోహిత్‌ని పెళ్ళి చేసుకుంటే రూ. 10వేల డబ్బు ,మంగళసూత్రం,అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. వృద్ధ పండితులకి కాని,యాత్ర చూపించేలా చూస్తామని రాష్ట్ర సభ్యులకి తెలియజేశారు. ఇప్పటి వరకు తమ సంఘంలో 600మంది సభ్యులు ఉన్నారని,ఇంకా సభ్యులుగా 18సం॥ల నుండి 60సం॥ల వరకు వయసువారు చేరవచ్చని,వీరికి జీవితభీమా సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ,కామేశ్వరరావు,మురళి,హేమలత, సుధాకర్, చక్రవర్తి,సీతాపతి,అనిల్ కుమార్ గణపతి వేణుగోపాల్,రాంబాబుశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.




# సత్తెనపల్లిలో ఘనంగా జరిగిన "గురుసత్కారం"

సత్తెపల్లి శ్రీవేద గాయత్రి పురోహిత సంఘంవారి ఆధ్వర్యంలో జూలై 3వతేదీన శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానంలో ఈ కార్యక్రమం జరిగింది. గురు సత్కారం పొందిన వారిలో **గుండెపూడి వెంకటసుబ్బారావు,దుర్భాకుల రాధాకృష్ణ మూర్తి, మైలవరపు సుబ్బారావు, చింతలపాటి సీతారామాంజనేయశాస్త్రి, మంచికంటి వెంకటేశ్వరరావు,బుద్ధవరపు రాధాకృష్ణమూర్తి,బొబ్బిళ్ళపాటి రాధా కృష్ణమూర్తి, సత్కారం పొందారు.** ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా కలవకొలను సీతారామశాస్త్రి,అధ్యక్షత వహించారు. సత్తెనపల్లి డివిజన్‌లోని పలు బ్రాహ్మణ సంఘాల నేతలు విశేషంగా హాజరయ్యారు.

బద్ధకంగా పనిచేసేవాడు ధనహీనుడవుతాడు. శ్రద్ధగలవాడు ఐశ్వర్యవంతుడవుతాడు.

# చిత్రంభళారే విచిత్రం!!



## పెళ్ళికానివారికి ఇక పెన్షన్!

హర్యానా ప్రభుత్వం సరికొత్త పథకం ఏర్పాటు చేసింది. పెళ్ళికాని వారికి పెన్షన్ అందించనుంది. 45సంవత్సరాల నుండి 60సంవ్సరాల మధ్య వయసున్న అవివాహితులకు ఈ పథకాని అర్హులు కాగా, ఏటా ..పురుషులకూ పెన్షన్ ఇస్తారు. హర్యానాకు చెందిన ఏటా రూ. లక్షా 80వేల ఆదాయం ఉన్న వారికి మాత్రమే పెన్షన్ అందించనున్నారు. తనకు పెన్షన్ ఇవ్వాలని ఓ 60ఏళ్ళ అవివాహిత మహిళ అర్జీ పెట్టుకోగా, నెలరోజుల్లో ఈ పథకం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. నెలకు రూ. 2వేలా 750/-లు ఇవ్వనున్నారు.

## ఇండెనేషియా సినిమాలో 'గాయత్రి మంత్రం'

కాంగ్రెసఎ పార్టమెంటు సభ్యులు శశిథరూర్ ఇటీవల షేర్ చేసిన వీడియో నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నది. గాయత్రి మంత్రాన్ని ఈ రకం పాడటం చాలామంది విన్నారనుకుంటున్నా, ఇది ఇండోనేషియాలోని ఓ చిత్రంలోని పాట అని తెలిపారు. మంత్రం లాగా జపించకపోయినా సాధారణరీతిలో అద్భుతంగా ఉంది అని ట్విట్టర్‌లో తెలిపారు.



## సిక్కింలో మాతృత్వ సెలవులతోపాటు,పితృత్వ సెలవులు

ప్రభుత్వ ఉద్యోగులకు సిక్కిం ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ఏడాది పాటు మాతృత్వ సెలవులను ప్రకటించింది. పురుష ఉద్యోగులకు పితృత్వ సెలవులను నెలరోజులు ఇస్తున్నట్లు సి. యం. ప్రేమ్‌సింగ్ తమాంగ్ తెలిపారు. ఈ మేరకుయ ప్రయోజనం కల్పించేందుకు సర్వీసు రూల్స్‌లో మార్పులు చేయనున్నట్లు చెప్పారు. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను మంచిగా చూసుకోవడానికి ఉపయోగపడుతుందని వివరించారు.



## శ్మశానంలో సంప్రదాయబద్ధంగా ప్రేమ పెళ్ళి!

తన కుమార్తె ప్రేమించిన యువకుడితో ఓ తండ్రి పెళ్ళిని శ్మశానంలో ఘనంగా చేశారు. మహారాష్ట్రలోని షిర్డీ సమీపంలోని రహతా గ్రామానికి చెందిన గంగాధర్ స్థానిక శ్మశాన వాటికలో కాటికాపరిగా పనిచేస్తున్నాడు. ఈయన చాలా ఏళ్ళుగా కుటుంబంతో కలిసి అక్కడే నివాసం ఉంటున్నాడు. అతడి కుమార్తె మయూరిని షిర్డీకి చెందిన మనోజ్ అనే యువకుడిని ప్రేమించింది. ఇరు కుటుంబాల అంగీకారంతో స్మశానంలోనే సంప్రదాయబద్దంగా పెళ్ళి పూర్తిచేశారు.



## తల్లిని పట్టించుకోదని కుమార్తెకు ఇచ్చిన ఆస్తులు రద్దు!

తల్లిని పట్టించుకోలేదని కుమార్తెకు ఆమె ఆస్తిపై హక్కులు ఉండవని మద్రాస్ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. తన ఆలనాపాలనా చూసుకోవాలనే నిబంధనతో రాజమ్మార్ తన 3ఎకరాలను కుమార్తె సుగుణ పేరిట రాసివ్వగా,ఆమె పట్టించుకోలేదు. దీనిపై రాజమ్మాళ్ రెవిన్యూ అధికారికి ఫిర్యాదు చేయగా అతడు రిజిస్ట్రేషన్ రద్దు చేసారు. దీంతో సుగుణ హైకోర్టును ఆశ్రయించింది. తల్లిని పట్టించుకోకుంటే ఆమె ఆస్తిపై హక్కులుండవని న్యాయమూర్తి తీర్పు నిచ్చారు.

### కేంద్రప్రభుత్వ కొత్త పథకం-కుటుంబ పెద్ద మరణిస్తే రూ.20వేల ఆర్ధికసహాయం!!

కుటుంబాన్ని పోసిస్తున్న వ్యక్తి అనుకోకుండా మరణిస్తే,సామా. ఇక బాధ్యతగా కేంద్రప్రభుత్వం రూ. 20వేల ఆర్ధిక సహాయం అందించన్నుది. ఈ పథకానికి దారిద్రరేఖకు దిగువ ఉన్న వారందరూ అర్హులే.

అసత్యొన్నుండి సత్యానికి కాదు - సత్యొన్నుండి సత్యానికి ఎదుగుటే మానవుని గమ్యం.

# మహిళలకు కేంద్రప్రభుత్వం కొత్త పథకం

మహిళల కోసం “నారీ అదాలత్’– గృహహింస,ఆస్తితగాదాల వంటి సమస్యలకు సంబంధించి మహిళలకు సత్వర పరిష్కారం అందించేందుకు వీలుగా కేంద్ర “నారీ ఆదాలత్” పేరుతో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయనుంది.

# ఆంధ్రప్రదేశ్ మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం వాలంటీర్ పథకం

సమాజంలో తమ వంతు సేవ చేయాలనుకునే యువతీయువకుల కోసం కేంద్రప్రభుత్వం ఒక పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఎంపికైన వారికి రెండు సంవత్సరాలపాటు ప్రతినెలా రూ. 5,000అందిస్తుంది. ఈ పథకం గురించి మరిన్ని వివరాలు తెలపనున్నట్లు తెలిపారు.

## పురుషుల జాతీయ కమీషన్‌కు ఏర్పాటు– సుప్రీం కోర్టు నిరాకరణ

పురుషులకు జాతీయ కమీషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. పెళ్ళైన తర్వాత గృహహింసతో మగవాళ్ళలో ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయనే వాదనను పరిగణలోకి తీసుకుని పురుషుల జాతీయ కమీషన్‌ను ప్రతిపాదించింది. దీనిపై మగవాళ్ళ ఆత్మహత్యలు ఎక్కువకు జాతీయ కమీషన్ ఏర్పాటు అవసరంలేదని సుప్రీంకోర్టు ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. మగవారు ఆత్మహత్య చేసుకోవాలని ఎవరూ అనుకోరని, కేసులకు సంబధించి వాస్తవాలపై ఇది ఆధారపడి ఉంటుందని పేర్కొంది.




## రైల్వేశాఖ సీనియర్ సిటిజన్లకు శుభవార్త !

రైల్వేశాఖ సీనియర్ సిటిజన్లకు శుభవార్త అందించింది. రైలు టికెట్ బుక్ చేసుకున్న సీనియర్ సిటిజన్లకు ఆటోమేటిక్‌గా లోయర్ బెర్త్ లభిస్తుందని రైల్వే మంత్రి తెలిపారు. అలాగే రైలులో ఏదైనా లోయర్ బెర్త్ ఖాళీగా ఉంటే ఆన్‌బోర్డ్ ద్వారా వృద్ధులకు ఇవ్వడానికి నిబంధన రూపొందించారు. ఇకపై 58సంవత్సరాల పైబడిన వారికి చార్జీలపై 50 శాతం తగ్గింపు ఉంటుంది. అన్ని రకాల రైళ్ళలో ఈ తగ్గింపు పొందవచ్చని రైల్వే శాఖ వెల్లడిచేసింది.




## వికాస మంత్రాలు




విజేతలకు వినమ్రతే భూషణం,
గౌరవంగా ఓటమిని స్వీకరించి,
ఓర్పుగా నేర్చుకునేవారే భావి విజేతలు.

## గెలుపోటములు

విజేతలు ఓటముల నుండి నేర్చుకుంటారు...
పరాజితులు ఓడిపోతామేమో అని భయపడతారు.
విజేతలు తాము పొందే లాభాన్ని చూస్తారు....
పరాజితులేమో తాము పడే కష్టాన్ని చూస్తారు,
విజేతలు సమస్యల్లో సవాళ్ళను చూస్తారు,
పరాజితులేమో సాకుల్ని వెతుకుతారు.
విజేతలు జరిగేట్లు చేస్తారు,
పరాజితులేమో జరగాలని అనుకుంటారు.
విజేతలకు తమ లోపాలు తెలుసు,
అయినా తమ బలాలపైనే దృష్టి పెడతారు.
పరాజితులకేమో తమ బలాలు తెలుసు,
అయినా తమ బలహీనతల్నే తలుచుకుంటారు.
పారిపోవడం సులభం,పోరాటమే కష్టం,
పలాయనమే పరాజయం, పోరాడడమే విజయం.
పరాజితులంటే ఎవరో కాదు, ఓర్పు లేని విజేతలే,
విజేత అంటే ఎవరో కాదు, కడదాకా నిలిచిన పరాజితుడే!

ఋణాన్ని, శతృవుల్నీ, వ్యాధుల్నీ సమూలంగా, నిశ్శేషంగా రూపుమాపాలి.




# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

గత సంచిక తరువాయి...

**649.** <u>ద్వాదశ జ్యోతిర్లింగాలు</u> :



| | | |
|---|---|---|
| 1.సోమనాథలింగం | - | ప్రభాసపట్నం, గుజరాత్ రాష్ట్రం |
| 2.మల్లికార్జునలింగం | - | శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్ |
| 3.మహాకాళేశ్వరలింగం | - | ఉజ్జయిని, మధ్యప్రదేశ్ |
| 4.అమరేశ్వరలింగం | - | ఓంకారం, మధ్యప్రదేశ్ (ఇండోర్) |
| 5.వైద్యనాథలింగం | - | (పర్లి) పరళి, మహారాష్ట్ర |
| 6.భీమేశ్వరలింగం | - | భీమేశ్వరం, మహారాష్ట్ర (పూనా) |
| 7.రామేశ్వర లింగం | - | రామేశ్వరం, తమిళనాడు |
| 8.నాగేశ్వరలింగం | - | ద్వారకా, గుజరాత్‌రాష్ట్రం |
| 9.విశ్వేశ్వరలింగం | - | వారణాశి(కాశి), ఉత్తరప్రదేశ్ |
| 10.త్ర్యంబకేశ్వరలింగం | - | నాసిక్, మహారాష్ట్ర |
| 11.కేదారేశ్వరలింగం | - | కేదారనాథ్, హిమాలయ (ఉత్తరాంచల్) |
| 12.ఘృశ్మేశ్వరలింగం | - | వేరూలు, మహారాష్ట్ర (ఔరంగా బాద్) |

**650.** ఎవరిలోని చెడునీ చూడకు, వారిలోని మంచిని ఎప్పుడూ మరువకు. మనిషికి కావలసింది సుఖము, శాంతి. అవిలేనివాడు ధరణికి భారమై ఏమియునూ సాధించ లేక ఆయురారోగ్యాలకు దూరమౌతాడు.

**651.** <u>సప్తసంతానములు</u> :తటాకము, నిధి, అగ్రహారము (బ్రాహ్మణులయిండ్ల వరుస), దేవాలయము, వనము, ప్రబంధము (కావ్యము), పుత్రుడు.

**~~652.~~** *"యః(ప్రీణయేత్సుచరితైః పితరం సపుత్రో*
*యద్భర్తుదేవ హిత మిచ్ఛతి తత్కళత్రమ్*
*తన్మిత్రమాపది సుఖే చ సమక్రియంయత్*
*ఏతత్త్రయం జగతి పుణ్యకృతోలభన్తే"* ॥

మంచి నడవడికతో తండ్రిని సంతసింప చేసేవాడే నిజమైన పుత్రుడు. భర్తహితము కోరేదే నిజమైన భార్య. ఆపత్కాలంలోనూ, సుఖ సమయంలోనూ సమానంగా ప్రేమజూపేవాడే నిజమైన మిత్రుడు. ఈ ముగ్గురు లోకంలో పుణ్యం చేసిన వారికే లభిస్తారు.

**653.** <u>అష్టాదశ శక్తి పీఠములు</u> :



| | | |
|---|---|---|
| 1.శాంకరీదేవి | - | శ్రీలంకలోని ట్రింకోమలి |
| 2.కామాక్షి | - | తమిళనాడులోని కంచి |
| 3.శృంఖలాదేవి | - | ప.బెంగాల్లోని హుబ్లి జిల్లా పాండువా గ్రామం దగ్గర ప్రద్యుమ్నము. |
| 4.ఛాముండేశ్వరి | - | కర్నాటకలోని మైసూరుదగ్గర చాముండీ కొండ |
| 5.జోగులాంబ | - | మహబూబ్‌నగర్ జిల్లాలో (కర్నూలు దగ్గర) అలంపూర్ |
| 6.భ్రమరాంబ | - | కర్నూలు జిల్లాలోని శ్రీశైలం |
| 7.మహాలక్ష్మి | - | మహారాష్ట్రలోని ముంబాయి దగ్గర కొల్హాపూర్ |
| 8.ఏకవీరాదేవి | - | మహారాష్ట్రలోని నాందేడు జిల్లా మాహురం |
| 9.మహాకాళి | - | మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని |
| 10.పురుహూతికా | - | తూ.గోదావరి జిల్లా పిఠాపురం |
| 11.గిరిజాదేవి | - | ఒరిస్సా రాష్ట్రం-కేంజాల్ జాజిపూర్ రోడ్డు రైలుమార్గం జాజిపూర్ దగ్గర ఓఢ్యాణము. |
| 12.మాణిక్యాంబ | - | తూ.గోదావరి జిల్లా ద్రాక్షారామం |
| 13.కామరూపీ | - | హర్యానా రాష్ట్రంలో కురుక్షేత్రం |
| 14.మాధవేశ్వరీ | - | ఉ.ప్ర.రాష్ట్రం-అలహాబాద్ (ప్రయాగ) |
| 15.వైష్ణవీదేవి | - | జమ్మూ రైల్వేస్టేషన్‌కు 30 కి.మీ, కట్రా |
| 16.మంగళగౌరి | - | బీహారురాష్ట్రం - గయ (విష్ణుపాద దేవాలయ ఆవరణలో) |
| 17.విశాలాక్షి | - | ఉ.ప్ర.రాష్ట్రం - కాశి (వారనాశి) |
| 18.సరస్వతి | - | కాశ్మీర్ |

మిగతా వచ్చే సంచికలో.... .

వినయవంతుడికి జ్ఞానలబ్ధి కలుగుతుంది. మిడిసి పడేవాడి హృదయం నుండి జ్ఞానం కొట్టుకొనిపోతుంది.



# ధర్మసందేహాలకు సమాధానాలు

-బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి

శ్రీ జి.యస్.కె.మోహన్,ఎనికేపాడు,కృష్ణాజిల్లా

***ప్రశ్న:1.సంధ్యావందనం చేయునపుడు గాయత్రీ జపం చేయనపుడు ఉదయం తూర్పున,సాయంత్రం పశ్చిమమున ఎందుకు చేయవలెను?***

***జవాబు:*** సంధ్యావందనం చేయుట ఎప్పుడైననూ తూర్పుముఖముగా లేదా ఉత్తర ముఖముగా కూర్చుండి చేయుటే కర్తవ్యం.అర్ఘ్య ప్రధానం. దక్షిణ ముఖంగా చేయాలి. ఎందుకన...మనకు ఆ సమయమున పశ్చిమ భాగములో సూర్యుని స్థితి ఉండును.కనుక సూర్యునకు ఇచ్చేడి అర్ఘ్యం కావున ఆయన ఉన్న దిశనే తిరిగి చేయాలి.ఇక జప విషయమున గాయత్రి మంత్ర జపమునే కాక,ఏ దేవతా జపము చేయుచున్నారో ప్రాత:కాలమున నాభి అభిముఖంగా జపమాచరిస్తూ, చేతిని ఉంచి చేయాలి.మధ్యాహ్న సమయంలో నాభి చేతిని అభిముఖంగా చేతిని ఉంచి చేయాలి. సాయం సమయమున నాశికకు అనగా ముక్కుకు అభిముఖంగా చేతినుంచి జపం చేయాలి. జపమాల అనగా అది ఏమంత్రమైననూ కరమాల అయిననూ ఇతరులు చూడరాదు. కావున పై వస్త్రము కప్పి ఉంచి జపం చేయాలి. జపం చేసేవారు కూడా మాల చూస్తూ పూస ఎంత దూరంలో ఉందో చూస్తూ జపం చేయకూడదు. ఋషుల చేతిలో దండ,కమండలాలు ఉంటాయి. కమండలమున జలం ఆచనమునకు కాగా, దండము పైన చేతిని ఉంచి జపం చేయుటకు గాలిలో చేతినిపెట్టి జపించుట కష్టం కావున దండమును ఎత్తు మార్చుకొనుచు, దానిపై చేతిని ఉంచి, జపం చేయుటకు వీలుగానే అది ఏర్పాటు చేయబడినది. నాడుల గమనం కుండలిని గమనము తెలిసిన మన మహర్షులు మనకు ఆ నియమం ఏర్పరచారు.

***ప్రశ్న:2.శైవులు మరియు వీర శూవులు వీరు ఇరువురును శాఖలకు తేడా ఏమిటి?వీరిలో గురుతుల్యులు ఎవరు? వీరి ప్రారంభ విధానం ఎట్లు ఉండును?***

***జవాబు:*** ఆగమ విధానములను పురాణ ప్రమాణములను స్వీకరించి అనాదిగా శివారాధకులై ఉన్నటువంటిది శైవం. ఎటువంటి శాఖ విభేదములు లేక ఎటువంటి సిద్ధాంత ప్రతిపాదనలు చేయక,కేవలం పరమశివుని పూజ,అర్చన విధానమును బోధిస్తున్నవి శైవం. అనంతర కాలమున అవి శైవ శాస్త్రమును నిర్మించుకొని,శ్రౌత శ్రౌత విభాగముతో ఆరాధ్యులుగా చెప్పబడు చాతుర్వర్ణములకు గురు స్థానం పొందనిదై విరాజిల్లుతున్నది.వీరు గుజరాతు ప్రాంతమున పాశుపతము కాశ్మీరు ప్రాంతమున త్రిక సిద్ధాంతము దక్షిణాదిన నాయనార్ ప్రభోదముగా విస్తరించినది. కాగా,11,12 శతాబ్ధముల నాటికి జైన, వైష్ణవ మతములు విజృంభించి శైవము బలహీనపడిన కాలములో బసవేశ్వరుడు నెలకొల్పినది. వీర శైవము కత్తిపట్టి ప్రచారం గావించి,వర్ణ వివక్ష వీడి మండలార్చనల తో కొందరు దీనిని రేవనారాధ్యాది ఆరోగ్యపంచకం సాధించినట్లు చెప్తారు.

***ప్రశ్న:3.మనము సాధారంగా జపం చేయు దేవతా స్వరూపంను లథ్థు తెరచి ఆమెను మనస్సు నందు నిలుపుకొని జపం చేయవచ్చునా? లేక కళ్ళు తెరచి ఆమెను చూచి జపంను చేయవచ్చునా? ఏది మనకు శ్రేయస్కరం?***

***జవాబు:*** మనము పనులు మానుకొని మనస్సునందు జపించు దైవమును భావించుచూ జపం చేయుటే మంచిది. కనులు తెరచి ఉండుట వలన అన్ని విషయములు కూడా మన దృష్టిలోపడి మనస్సు వేరు మార్గమున పోవు పరిస్థితి ఏర్పడవచ్చు.నేత్రేంజయము కంటే దాని అధిపతి అయిన మనస్సును ఆశ్రయించుట మేలైన విధానం.ఇంద్రియేభ్య: పరం మ: అని కదా గీతాచార్యుడు కృష్ణపరమాత్మ తెలిపినది.

***ప్రశ్న:4.ధావళి ధరించి సంధ్యావందనం చేస్తే మృతాశౌచం ఉంటుందా? సుద్ధిరోజు తడుపలెనా?***

***జవాబు:*** మృతాశౌచం చాలా దోషసమయం.అకాలంలో కేవలం సంధ్యావందనం అర్ఘ్య ప్రధానం వరకే ప్రక్రియ. అధిక జపం తగదు. తదుపరి భాగమంతా మానసికంగా ఏకరువు పెట్టడమే. ఇటువంటిది ఆ కాస్త కోసం అన్ని పూజలు,జపాలకు వినియోగించే ధావళి ధరించుట అనవసరము.స్నానము చేసిన టవలుతో చేసినా సరిపోతుంది.పొరపాటున మైల తాకినచో,తడిపి ఆరవేసి తీసి మంచిగా ఉంచే భాద్యత మంచివారికి అప్పగించాలి. ధావళి ఎండలొ వేసి,దులుపుట తప్ప పదే పదే తడపరాదు. శ్రేష్ఠమైన ధావళి అయినచో మైలవారు తాకినా తడుపనవసరం లేదు. ఎండలో వేసి 7సార్లు దులిపిన చాలును.

మిగతా ప్రక్క పేజీలో.....

ముందు తనకు తాను మంచిగా మార్చుకోవడమే గొప్ప సేవాకార్యక్రమం.

20వ పేజీ తరువాయి....

*ప్రశ్న:5. దానం వలన జ్ఞానం,ముక్తి కలుగుతుందా?*

**జవాబు:** దానం వలన పాపపరిహారమగుట అనంతర జన్మయందు దారిద్రబాధ లేకుండుట వంటిది జరుగుతాయి. అందువలన జ్ఞానం వస్తుందని చెప్పజాలము. అందువలన దాన పరుడైన కర్ణుడు జ్ఞానం పొందలేదు. దుష్టయంలోనే ఉండి పోయాడు. జ్ఞానం వలన మాత్రం ముక్తి,భక్తి,కర్మాదులన్నీ జ్ఞానంగా పరిణమించే ముక్తినిస్తాయి.

*ప్రశ్న:6. మృతాశౌచం పాటించలేనివారికి ప్రాయశ్చిత్తం ఏదైనా ఉందా?*

**జవాబు:** మృతాశౌచం పాటించలేక పోవటం ఉండదు. ఎందుకంటే మృతాశౌచం పాటించడానికి ప్రత్యేక విధానం అంటూ ఉండదు. మిగిలిన కుటుంబ సభ్యులతోపాటు ఉండటం,తినటం జరుగుతుంది. అనారోగ్యం వారు మాత్రం అశౌచ పూర్తి స్నానం చేయటమే సమస్య కావచ్చు. అప్పుడు వారి బదులు వేరొకరు స్నానం చేసి వచ్చి ఈ రోగిని సృసించి మరలా స్నానంచేసి వచ్చి మరలా సృసించి అలా 7సార్లు ఆచరించడం వలన రోగి స్నానం చేయకుండానే శుద్ధుడవుతాడు.

## ఆత్మీయ మిత్రులకు విజ్ఞప్తి!

**ఎన్నో వ్యయప్రయాసల కోర్చి**
**గత 19సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న**
**బ్రాహ్మణ చైతన్య మాసపత్రికకు మీరూ**
**ఓ బ్రాహ్మణునిగా స్పంధించి మీ బంధువులను**
**మరియు స్నేహితులను"యజ్ఞోపవీతం**
**చందాదారులుగా పరిచయం చేయండి!**
**తోటి బ్రాహ్మణుడిగా**
**గర్వపడండి!!**

## ధర్మసందేహాలకు సమాధానాల కోసం...

మీకు గల ధర్మసందేహాలను ఒక పోస్టు కార్డుపై అర్ధమయ్యేలా వ్రాసి,మా కార్యాలయానికి పంపితే... మేము **"యజ్ఞోపవీతం"** మాసపత్రికలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు **బ్రహ్మశ్రీ అన్నదానం చిందంబరశాస్త్రి** గారిచే పమాధానాలను ప్రచురించడం జరుగుతుంది. ఈ అవకాశంను పాఠకులు వినియోగించుకోగలరు-

**-సంపాదకులు**

## వధూవరుల తల్లిదండ్రులకు అద్భుత అవకాశం!!

**మొదటి మార్గం:-** రూ. 2500/-చెల్లిస్తే యజ్ఞోప వీతం వివాహబంధం వెబ్ సైట్‌లో 3నెలలపాటు సైట్‌లో మీఅబ్బాయి/అమ్మాయి ఫోటోతో ఉంచుతాం. 3నెలల పాటు ఉచితంగా **'యజ్ఞోపవీతం'**మాసపత్రికలో ప్రచురించడమే గాక,3నెలల పత్రిక మీ వాట్సాఫ్ కు పి.డి.యఫ్ఫైల్ పంపుతాం.

**రెండవ మార్గం: పత్రికలో మీ వివరాలు -యజ్ఞోప వీతం** మాస పత్రికలో ప్రతినెలా వధూవరుల తాజా జాబితాను ప్రచురించబడుతుంది. ప్రతినెలా వధూ వరుల తల్లిదండ్రులు ఫాలో అయితే మీ పిల్లలకు త్వరగా వివాహం చేయగలుగుతారు. విడిప్రతి రూ. 20/- మీరు పాత సంచికలు తెప్పించుకోవచ్చు. మా వద్ద పాత సంచికలు కూడా కలవు. ఒక **6నెలలుసంచికలు వెలరూ120/-+ రిజిష్టర్‌పోస్ట్ చార్జీలు రూ. 30/-కలిపి రూ. 150/-పంపితే మీకు పంపుతాం**

**మూడవ మార్గం- యజ్ఞోపవీతం పత్రికలో నెలకు రూ. 100/-చెల్లించి మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు ప్రచురించుకున్న మీకొరకు మీ సంబందం నచ్చిన వారు నేరుగా మిమ్మల్ని సంప్రదిస్తారు.**

## ఇలా చేస్తే షుగర్ పరార్!



రూ. 50/-లు పెట్టి కిలో కాకర కాయలు కొని,ఒక కిలోవేపాకు తెచ్చుకొని,రెండింటిని కలిపి చట్నీలాచేసి,మనరెండుకాళ్ళు పట్టే పళ్ళెం తీసుకొని రెండు కాళ్ళతో ఈ చట్నీలాంటి దానిని 20 నిముషాలపాటు తొక్కాలి. దీనివల్ల కాళ్ళు ఆ చేదుని పీల్చుకుని,శరీరంలో రక్తంద్వారా పైకి జరుగుతూ వచ్చి నాలుక మీద రుచికూడా చేదుగా మారుతుంది. ఒక మూడు, నాలుగు రోజులుచేస్తే రక్తశుద్ధి,చక్కెరవ్యాధి,రక్తపోటు,కిడ్నీ ఇన్ఫ్‌క్షన్‌కి ఇదిచక్కగా ఉపయోగపడుతుంది. షుగర్‌వ్యాధి బిళ్ళలు,ఇన్సులిన్ ఇంజెక్షన్ వేసుకునే అవసరం ఉండదు.

క్రోధం లేనివాడు అన్నింటిని జయిస్తాడు. - ఆచార్య చాణుక్యుడు.

## బహు భార్యత్వంపై త్వరలో నిషేదం-అస్సాం సీ.యం.



అస్సాంలో అతిత్వరలో బహుభార్యత్వం (ఒకే సమయంలో ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలు ఉండటం) పై నిషేధం విధించనున్నట్లు సీ.ఎం.హిమంత బిశ్వశర్మ ప్రకటించారు. సెప్టెంబర్‌లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఏదైనా కారణాలతో అప్పుడు కుదరకపోతే కచ్చితంగా జనవరిలో అమలు చేస్తామన్నారు.



## జ్ఞానవాపిపై ఆగష్టు3వతేదీన తీర్పు

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జ్ఞానవాపి మసీదులోఏ.యస్.ఐ సర్వేకు అలహాబాద్ హైకోర్టు అనుమతించడమే గాక,జులై 31వతేదీలోగా సర్వే పూర్తి చేయాలని కోరగా,జులై 34వతేదీ నాటికి ఈ సర్వేను పూర్తిచేసి,హైకోర్టుకు అందజేయగా, ఆగష్టు 3వతేదీన అంతిమ తీర్పు ఇవ్వగలమని కోర్టు వెల్లడించింది.


## ప్రపంచ అవినీతిలో భారత్‌కు 85వ స్థానంలో

ప్రపంచంలోనే అవినీతిలో భారత్ 85వ స్థానంలో నిలిచింది.ప్రపంచంలోని 180దేశాల్లో అవినీతిపై సర్వే జరుపింది. పాకిస్తాన్‌కు 140వస్థానం,రష్యా 137వ స్థానం,చైనా 65వ స్థానం,యు.యస్ 24వ స్థానంలో ఉన్నాయి. అత్యల్ప అవినీతిగల దేశాల్లో డెన్మార్క్,ఫిన్లాండ్,న్యూజిలాండ్,నార్వే,సింగపూర్,స్వీడన్,స్విట్జర్లాండ్ మొదటి వరుసలో ఉన్నాయి.



## ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశం ఫిన్లాండ్

ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాల్లో ఫిన్లాండ్ మొదటి స్థానంలో నిలిచింది. ఓ సర్వేలో ఈ విషయం వెల్లడైంది.ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో ఉండగా,చైనా 64వ స్థానం,పాకిస్తాన్ 108వ స్థానం,బంగ్లాదేశ్ 118వస్థానం మనకంటే ముందువరసలో ఉన్నాయి. తాలిబన్ల పాలనలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ 137వ స్థానంలో ఉంది.




## ప్రకాశంజిల్లాలో ఒకటో శతాబ్దంనాటి బౌద్ధ భిక్షువు శిల్పం లభ్యం

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లా త్రిపురాంతకంలోని బొంకూరివారి పాలెం పొలాల్లో ఒకటో శతాబ్దంనాటి బౌద్ధభిక్షువుశిల్పం ఇటీవల బయటపడింది. ట్రాక్టర్‌తో దున్నతుండగా ఈ శిల్పం వెలుగులోకి వచ్చింది. బోది చెట్టుకింద ఓబౌద్ధ భిక్షువు వజ్రాసనంలో ఉపాసన చేస్తున్నట్లుగా ఉంది. ఈ శిల్పం ఒకటవ శతాబ్ది నాటిదేనని పురావస్తుశాఖ అధికారులు తెలిపారు.ఇక్కడికి సమీపంలోని దొనకొండలోని చందవరంలో బౌద్ధారామం ఉండగా,బౌద్ధబిక్షువులు ఇక్కడ పర్యటించి ఉంటారని భావిస్తున్నారు.



**ఏరియల్‌లో శరవేగంగా నిర్మితమౌతున్న అయోధ్యా రామమందిరం ఇది.**




### మంచి నిద్రతో షుగర్ కంట్రోల్

మంచినిద్ర ఉంటే షుగర్ అదుపుతో ఉంటుందని అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ కాలఫోర్నియా సైంటిస్టులు వెల్లడించారు.

మన విజయాన్నే మన లక్ష్యంగా పెట్టుకుందాం - స్వామి వివేకానంద.

# ప్రపంచంలో ఎత్తైన శ్రీరాముని పంచలోహ విగ్రహం



ప్రపంచంలోనే ఎత్తైన (108) అజ్ఞానం వల్ల అడుగుల) పంచలోహ విగ్రహంను ఆంధ్రప్రదేశ్‌లోని మంత్రాలయంలో నిర్మాణంకు జులై 23వతేదీన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణాలనికి రూ.300కోట్లతో నిర్మించనున్నట్లు జై శ్రీరాం ఫౌండేషన్ మరియు మంత్రాలయం రాఘవేంద్ర మఠం పీఠాధిపతి ఆధ్వర్యంలో నిర్మించనున్నట్లు వారు తెలిపారు.ప్రపంచ ఆధ్యాత్మిక ,పర్యాటక కేంద్రంగా మంత్రాలయంను అభివృద్ధిపరచగలమని కేంద్ర మంత్రి అమిత్‌షా ఈ సందర్భంగా తెలిపారు. కర్నూలుజిల్లా మంత్రాలయం శివారులోని ఎమ్మిగనూరు జాతీయరహదారిలో 10ఎకరాల స్థలంలో నిర్మించనున్నారు.





# జగన్,చంద్రబాబు,పవన్‌ను కలుస్తాం.

ప్రైవేట్ అర్చకులు,పురోహితులయొక్క సంక్షేమం కోసం ప్రభుత్వంతో పోరాటమును అదేవిధంగా సమకాలీన రాజకీయ పరిస్థితుల్లో రాబోయే ఎన్నికల దృష్టి పెట్టుకొని తమ సమస్యల పరిష్కారం కొరకు అధికారపార్టీ ముఖ్యమంత్రి జగన్‌ను,తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబును,జనసేన అధ్యక్షులు పవన్‌ను కలుస్తామని విశాఖజిల్లా కార్యవర్గం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఈ ప్రతిపాదనను తీర్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర,అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెలగలేటి సతీష్‌కుమార్,అధికారుల కాళిదాసు ఉపాధ్యక్షులు ఈశ్వరప్రగడ విజయకుమార్‌రాజా,రాష్ట్రకోశాధికారి అండిపూడి సుధీర్‌కుమార్‌శర్మ హాజరయ్యారు. బ్రాహ్మణ కార్పొరేషన్ కొనసాగించాలని వారు కోరారు.

# బ్రాహ్మణ పరిచయవేదిక ఏర్పాటు చేయడం అభినందనీయం





వివాహ వ్యవస్థలో బ్రాహ్మణ యువతీయువకులకు సరియైన సంబంధాలు లభించకతీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బ్రాహ్మణ సంక్షేమ వేదిక వివాహపరిచయవేదిక నిర్వహించడం హర్షించదగ్గదని ప్రముఖ సినీ దర్శకులు వి.ఎస్.ఆదిత్య అన్నారు. హైదరాబాద్ ఉప్పల్ దగ్గరున్న మేడిపల్లిలోని ఎం కన్వెన్షన్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఆదిత్య మాట్లాడుతూ తాను సినీరంగంలో ఉన్న నిరంతర విద్యార్థిని అని సమాజంలో బ్రాహ్మణ కులంపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ప్రముఖ పత్రికా కాలమిస్ట్ ఎర్రాప్రగడ రామకృష్ణ మాట్లాడుతూ నేటి వ్యవస్థలో ఫోటోగ్రాఫర్,వీడియో గ్రాఫర్ చెప్పిన దానికి బట్టి వధూవరులు వేదికపై వ్యవవహరిస్తున్నారని తప్ప వివాహవ్యవస్థ గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రముఖ ప్రవచన కర్త అనంతలక్ష్మి మాట్లాడుతూ బ్రాహ్మణీయాన్ని నిలబెట్టుకోవలసిన అవసరం హైదవ జాతిపై ఉందని బ్రాహ్మణ్యాన్ని టార్గెట్ చేస్తూ పోతే ఉంటే మానవ సమాజం నశించి పోతుందని మన సమాజాన్ని కాపాడుకునేందుకు ఐకమత్యం అవసరమని బ్రాహ్మణ్యమే ధర్మాన్ని రక్షిస్తుందని అన్నారు. ఏబి6 ఛానల్ అధిక ఏర్పాటు చేయడం జరిగిందని,సర్వేజనా సుఖినోభవంతు అనేది బ్రాహ్మణజాతి అని అన్నారు. సమాజమంతా బాగుండాలని కోరుకునేది బ్రాహ్మణజాతి అని అన్నారు. బిర్లామందిర్ ప్రధాన అర్చకులు శ్రీలక్ష్మీనరసింహాచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమ వేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అద్భుతంగా ఉంటాయని, బ్రాహ్మణ సంక్షేమ వేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలన్నీ అద్భుతంగా ఉంటాయని ఆయన అన్నారు. బ్రాహ్మణ సంక్షేమవేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాలశ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో బ్రాహ్మణ సంక్షేమవేదిక అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినందని సకల నదీ జలాలతో శివుడికి అభిషేకం చేయడం జరిగిందని,బ్రాహ్మణ వివాహ వేదిక పుస్తకాలను అచ్చువేసి ఇస్తున్నామని భవిష్యత్తులో వీటిని ఉచితంగా ఇచ్చే ప్రయత్నం చేస్తామని దాతలు ముందుకు వస్తే మాసేవలు మరింత విస్తృతం చేస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ వేదిక సభ్యులు పావని శర్మ,చొప్పకట్ల రాము,రవికుమార్,అచ్యుత్,సురేష్,సుబ్బారావు,శారద,ఉజ్వల,ఫణీంద్ర,తదితరులు హాజరయ్యారు.

తల్లి, జన్మించిన దేశము స్వర్గము కంటే శ్రేష్ఠమైనది.

# మంగళకరమైన వ్రతం- శ్రావణ మంగళవారం వ్రతం



**వ్రత విధానం:-**

శ్రావణ మంగళవార వ్రతం పూనిన మొదటి సంవత్సరం అయిదుగురు ముత్తయిదువులనీ, రెండవ సంవత్సరం పదిమందినీ, మూడో యేడు పదిహేను మందినీ, నాలుగో ఏట ఇరవై మందినీ, అయిదవ సంవత్సరం ఇరవై అయిదు మంది ముత్తయిదువులనూ పిలిచి, పసుపు రాసి, బొట్టు పెట్టి, కాటుకిచ్చి,శనగలూ కొబ్బరీ వగైరా వాయనాలివ్వాలి. అయిదేళ్ళ తర్వాత ఉద్యాపన చేయాలి.

**ఉద్యాపన :-** అయిదేళ్ళయ్యాక ముప్ఫయి మూడు జతల అరిసెలను ఒక కొత్త కుండలో పెట్టి, ఆ పైన కొత్త రవికెల గుడ్డతో వాసెన గట్టి మట్టెలూ మంగళసూత్రాలూ వగైరా మంగళాభరణాలతో పెళ్ళి కూతురుకు వాయనమివ్వాలి. పద్ధతి లోపించినా ఫలితం లోపించదు.

**కథ :-** అనగనగా బ్రాహ్మణ దంపతులు. పెళ్ళయి చాలా కాలమయినా సంతతి కలగని కారణంగా, ఈశ్వరుడి గురించి తపస్సు చేశారు. పరమేశ్వరుడు ప్రత్యక్షమై **"అల్పాయుష్కుడైన కొడుకు కావాలా? అయదవతనం లేని కూతురు కావాలా?"**అని అడిగాడు. అల్పాయుష్కుడైనప్పటికీ కొడుకునే యిమ్మ ని ప్రార్థించారు వారు. "తథాస్తు" అని వరమిచ్చి శివుడు తరలిపోయారు. శివుడిచ్చిన వర ప్రభావం వలన అచిరకాలంలోనే, ఆ బ్రాహ్మణుల ఇల్లాలు గర్భం ధరించి, సకాలానికి చక్కటి మగబిడ్డను ప్రసవించింది.

తక్షణమే యమభటులు వచ్చి ఆబిడ్డను తమతో తీసుకుపోబోయారు. బాలింతరాలైన బ్రాహ్మణ స్త్రీ బోరున విలపించింది. లేక లేక కలిగిన బిడ్డ వీడు.పురుడు తీరేదాక ఆగి, తదుపరి తీసుకు వెళ్ళమని కోరింది.ఆ తల్లి కోరికను మన్నించి యమదూతలు వెళ్ళిపోయారు. పురుడు తీరగానే వచ్చారు. అప్పుడామె "కింకరులారా ! మాటలు రానిదే మానవుడు కాలేడు గనుక, మా శిశువు నోరారా **"అమ్మా, నాన్నా"** అని పిలిచేవరకూ ఆగి, ఆ ముచ్చటయినాక తీసుకెళ్ళమంది. **"సరే"**అని వెళ్ళిపోయారు కింకరులు. ఈవిధంగా అనేక కారణాలు చూపసాగింది. బిడ్డ పెరిగి పెద్దయ్యాడు. ఒక రోజున తల్లి-బిడ్డకు తలంటుతూ త్వరలో మరల రాబోయే యమభటులను తలచుకొని దు:ఖించసాగింది.

తల్లి విచారిస్తున్నందని తెలుసుకున్న కుమారుడు **"ఎందుకమ్మా ఏడుస్తున్నావు?"** అని అడుగగా, ఆమె జరిగినదంతయు వివరించింది. విషయం తెలుసుకున్న ఆ బాలుడు **"అమ్మా! ఎలాగు అల్పాయుష్కుడి నయ్యాను. పదికాలాలుండి పుణ్యం చేసే అవకాశం లేదు కాబట్టి ఇప్పుడు నాకీ కాశీ వెళ్లి రావాలని వుంది. కనుక, నన్ను వెంటనే పంపించు. ఈ లోపల యమదూతలు వస్తే, నేను వచ్చేదాకా ఆగమను"** అని చెప్పి బయలుదేరాడు. బిడ్డను ఒంటరిగా పంపలేని తల్లిదండ్రులు అతనికి మేనమామను తోడిచ్చి కాశీకి పంపింది. వారిద్దరూ కాశీ వెడుతూ మార్గమధ్యంలో ఒక పూలతోటలో బస చేశారు.

అదే వేళకు ఆ పూలతోటలో పూలు కోసుకునే నిమిత్తం వచ్చిన, ఆ ఊరి రాజు కూతురూ, ఆమె చెల్లెలు మధ్య తగవు వచ్చి ....ఒకరినొకరు తిట్టుకోసాగారు. అందుకు కోపగించిన రాజు కూతురు **"నాకీ రాత్రి పెండ్లి కాబోతూ ఉంది. అదీగాక, మా అమ్మ శ్రావణ మంగళవారము నోము నోచుకొని నాకు వాయనమిస్తుంది. ఆ వ్రత మహిమ వల్ల నీ శాపనార్థాలు, తిట్లు ఫలించవు"** అంటూ చేతిలో పూలను నేలమీద పారబోయగా, ఆ పూలన్నీ తిరిగి చెట్ల కొమ్మలకు ఎగిరి అతుక్కుని పోయాయి. అది చూచిన బ్రాహ్మణ యువకుడు **"ఆ పిల్ల తన భార్యయైతే బాగుండును"** అనుకున్నాడు. ఆ రోజున రాజుగారు తన కూతుర్ని పెండ్లి కుమార్తెను చేయించాడు.రాణీ ఆమెకు శ్రావణ మంగళవారం నోము వాయనమిచ్చింది. అందరూ పెళ్లివారి రాక కోసం ఎదురు చూడసాగారు. ఇంతలో పెండ్లి కుమారునికి సుస్తీగా వున్నందున,పెళ్లి మరొక ముహూర్తానికి వాయిదా వేయవలసినదిగా మగ పెండ్లివారి నుండి కబురు అందుతుంది.

వివాహాన్ని వాయిదా వేయడం రాజుకి ఇష్టము లేదు. తాను నిశ్చయించిన ముహూర్తానికి చేయకపోవడం పరువు తక్కువగా భావించి, పొరుగూరికి చెందిన వారికి ఇక్కడ విషయం తెలియదనే తలంపుతో పూలతోటలో బసచేసిన మేనమామ మేనల్లుళ్ళను ఒప్పించి ఆ మేనల్లుడికి తన కూతురనిచ్చి పెళ్లి జరిపించాడు. ఆ రాత్రి కలలో మంగళ గౌరీ కనిపించి **" అమ్మాయీ! ఈ రాత్రే నీ భర్తకు పాము గండం ఉంది. జాగ్రత్తగా వుండి, ఆ పామును...నీ తల్లి నీకు వాయనమిచ్చిన కుండలోనికి పట్టి గట్టిగా మూత ఉంచమని** ఆజ్ఞాపించింది.

మిగతా ప్రక్కపేజీలో ...

సరైన సమన్వయం లేకుండా పడ్డ కష్టానికి ఫలితం లేదు.

24వ పేజీ తరువాయి....



ఆ పిల్ల ఉలిక్కిపడి లేచి చూసేసరికి, అప్పటికే ఒక పెద్దపాము బుసలు కొడుతూ,మంచం దగ్గరకు పాకుతూ కనిపించింది. వెంటనే రాజకుమార్తె అటకమీద వున్న కుండను తీయబోయింది.అది అందని కారణంగా,వరుని తొడపై నిలిచి, ఆ కుండను దింపి, పాము నందులోనికి పట్టి, ఒక రవికెల గుడ్డతో దాని మీద గట్టి వాసెనకట్టు కట్టి, మరలా అటకపై భద్రపరచి, తాను నిశ్చితంగా నిద్రపోయింది. తెలతెలవారే వేళ, మేనమామ వచ్చి, పెండ్లి కుమారుని నిద్రలేపి, తనతో కాశీ తీసుకు వెళ్లిపోయాడు.

కొన్ని రోజుల అనంతరం అసలు పెళ్లివారు అట్టహాసంగా వచ్చారు. రాజు సంతోషంగా తిరిగి పెళ్లి ఏర్పాట్లు చేయబోగా, రాకుమార్తె మాత్రం ఆ వివాహానికి ఇష్ట పడలేదు. మొదటి ముహూర్తమున తాళి గట్టినవాడే తన భర్త అని ప్రకటించింది. ఎవరెంత చెప్పినా మారు మనువుకు అంగీకరించలేదు. **"అసలా కాశీకి పోయిన వాడే నీ భర్త అనేందుకు నిదర్శనం చూపించు"** అని పెద్దలు అడిగారు.

అందుకా చిన్నది **"తండ్రి! నువ్వొక సంవత్సరం అన్నదానం చెయ్యి. నేను సంవత్సరమంతా తాంబూలం దానం చేస్తాను. అనంతరం నీకు నిదర్శనం చూపిస్తాను"** అంది. అందుకు రాజు అంగీకరించాడు.తక్షణమే అన్నసత్రం నిర్మించి అన్నదానం చేయించ సాగాడు.ఆ భోక్తలందరికి రాకుమార్తె తాంబూలదాన మీయ సాగింది.

ఇంకొన్నాళ్ళలో సంవత్సరం పూర్తవుతుందనగా, కాశీకి వెళ్ళిన మేనమామా మేనల్లుళ్ళు స్వగ్రామానికి తిరిగి వెడుతూ మధ్య మార్గంలోని పూర్వపు పూలతోటలోనే బస చేసి అక్కడి సత్రంలో భోజనాలు చేశారు.అనంతరం రాకుమార్తె వద్ద తాంబూల దానం పరిగ్రహిస్తుండగా ఆమె ఆ బ్రాహ్మణ యువకుడిని గుర్తు పట్టి అతని చేతిని పట్టుకొని **"ఇతడే నా పెనిమిటి "** అని యెలుగెత్తి పలికింది. పెద్దలందుకు ఋజువు కోరగా, పెళ్ళినాడు పాత్రలో నుండి తీసిన తన వద్ద భద్రపరచిన ఉంగరాన్ని అతని వేలికి తొడిగింది. అది సరిగ్గా సరిపోయింది. పిమ్మట పామును దాచి వుంచిన కుండను తీసి చూపించగా,అందులో పాము బంగారు పామై కనిపించింది అని ఋజువులూ సరి పోవడం వలన, పెద్దలామె వాదనను అంగీకరించారు. రాజు యథావిధిగా వివాహం చేశాడు. అత్తవారింటికి పంపేటప్పుడు తల్లి ఆమె చేత శ్రావణ మంగళవారపు నోము నోయించి ఆ కాటుక నొక భరిణిలో భద్రపరచి ఇచ్చింది.

అక్కడి బ్రాహ్మణ దంపతులు బిడ్డ గురించిన వేదనతో ఎడతెగని కన్నీరు కార్చి కార్చి, ఆ కారణంగా అంధులై సేవలు చేసేవారు గానీ క్షేమమడిగేవారు లేక నిత్యం బాధపడుతూ వున్నారు. అటువంటి సందర్భంలో పెండ్లి కూతురుతో సహా పెండ్లి కుమారుడి లాంఛనాలతో వూరిలోనికి వచ్చిన బ్రాహ్మణ యువకుడిని చూసి, గ్రామస్థులందరూ విప్రదంపతుల వద్దకు వెళ్ళి **"మీ కష్టాలు తీరాయి.మీ కుమారుడు, రాజవైభవాలతో మీకు కోడలిని తీసుకు వస్తున్నాడు"** అని చెప్పారు.

ఆ మాటతో వారికి ఆనందం కలిగినా నమ్మకం కలగని కారణంగా ప్రజలు తమని పరిహస్తున్నారని మరింత శోకగ్రస్తులయ్యారు. అదే సమయంలో ఆ బ్రాహ్మణ కుమారుడు తనభార్యతో సహా వచ్చి తల్లిదండ్రులకు పాదాభి వందనం చాశాడు. జరిగింది తెలుసుకొని వాళ్ళు ఆనందించారు. కాని కొడుకుని కొడలినీ చూసుకునే అదృష్టం లేనందుకు దిగులుపడగా,రాకుమార్తె తనతో తెచ్చిన శ్రావణ మంగళ వారపు నోము కాటుకను అత్తమామల కళ్ళకు పూసింది. అదే తడుపుగా వాళ్లకు చూపు వచ్చి, కొడుకునూ, కోడల్నీ చూసుకొని సంబర పడిపోయారు. ఈ మహత్యానికి ఆశ్చర్య పడిన **"యిరుగు పొరుగు వారంతా ఇంత మహిమ కలగడానికి ఏం నోము నోచెవమ్మా "అని అడుగగా" శ్రావణ మంగళవారపు నోము"** అని చెప్పిందామె.

అది మొదలా వూరిలోని మహిళలందరూ ఆ నోము నోచుకొని తరగని సిరులతో,చెదరని సౌభాగ్యాలతో చెప్పలేనంత కాలం సుఖసౌభాగ్యాలు అనుభవిస్తూ జీవించారు. ఇదే కథని పాటరూపంలో పాడుతూ ఆచరించడం కొందరికి సంప్రదాయం. ఆ నోము మంగళ గౌరి వ్రతంగా జరుపుకుంటూ ఉంటారు. శ్రావణమాసంలో మంగళవారాలు ఈ నోము నోచుకుంటారు.

**చదువుపై పట్టుదల ఉండాలే గానీ, ఏ అవయవలోపం దానికి అడ్డురాదు.**

ధారావాహికం

# అద్వైతసారం

గత సంచిక తరువాయి...

ప్రశ్న : అవివేకం దేనివల్ల కలుగుతుంది?

**సమాధానం** : అజ్ఞానం వల్ల

ప్రశ్న : అజ్ఞానం దేనివల్ల కలుగుతున్నది?

**సమాధానం** : అజ్ఞానానికి కారణం లేదు. అజ్ఞానం అన్నది అనాది. దాని పుట్టుకకు ఎవ్వరూ ఎరుగరు. అది అనిర్వచనీయం అదేమాయ. అది త్రిగుణాత్మకం అది. జ్ఞాన నిరోధి. దాన్నే అజ్ఞానం అంటారు. ఇప్పుడు మనం కింది నుంచి పైకి వెళ్తే లభించే ఫలితం ఇది- .

అజ్ఞానం వల్ల అవివేకం

.అవివేకం వల్ల అభిమానం

.అభిమానం వల్ల రాగం మొదలైనవి

.రాగం మొదలైన వాటి వల్లకర్మలు

.కర్మలవల్ల శరీర ధారణ

.శరీర దారణవల్ల దు:ఖం కలుగుతున్నది

మరీ ఈ దు:ఖాన్ని నివారించే మార్గం లేదా? అంటే ఉంది. శరీరధారణను నివారిస్తే దు:ఖం నివారింపబడుతుంది. శరీరధారణను నివారించాలంటే కర్మ నివృత్తి జరగాలి. రాగం మొదలయినవాటిని నివారిస్తే కర్మను నివారించవచ్చు. అభిమానాన్ని నివారించడం ద్వారా రాగం మొదలయినవాటిని నివారించవచ్చు. అభిమానాన్ని ఎలా నివారించడం? అవివేకాన్ని నివారించడంవల్ల చివరకు అవివేకాన్నిఎలా నివారించడం? అజ్ఞానాన్ని నివారించడం వల్ల. ఈ అజ్ఞానాన్ని ఎలా నివారించడం? జ్ఞానోదయంవల్ల అజ్ఞానాన్ని నివృతి జరుగుతుంది. ఇదీ శంకరుని దు:ఖకారణ సముదాయం. చివరకు తేలిందడేమిటంటే-సరైన జ్ఞానమే సర్వదు:ఖాలకు ఔషధం అని. మరి సరైన జ్ఞానమే ఏది? ఆత్మానాత్మ వివేకమే సరైన జ్ఞానం. అంటే ఇది ఆత్మకాదు అని విశ్లేషించుకుంటూ ఆత్మకాని దీనిని పరిత్యజించి ఆత్మను గ్రహించాలి. ఆత్మను గ్రహించడం అంటే బ్రహ్మసాక్షాత్కురం పొందటం. అంటే బ్రహ్మే ఏకైక సత్యం, ఈ జగత్తు మిథ్య అన్న పరమోత్కుృష్ట సత్యాన్ని స్వానుభవం లోకి తెచ్చుకోవటమే వాస్తవమే జ్ఞానం. ఈ జ్ఞాన ప్రకాశమే అజ్ఞాన తమస్సును అదృశ్యం చేస్తుంది. అప్పుడే నిర్గుణ బ్రహ్మస్థితి లభ్యమవుతుంది. ఈ స్థితి నిత్య శాంతినీ, అపురూప ఆనందానుభూతిని సిద్ధింప చేసుకోవటమే జీవితలక్ష్యం కావాలి అంటుంది. అద్వైతం. అద్వైతంలో బ్రహ్మ నిర్గుణమూ, నిరాకారమూ, అన్విచనీయమూ.

## మాయావాదం

అద్వైత సిద్ధాంతంలో మాయావానికి ముఖ్యమైన స్థానం ఉంది. ఒక్క **'శ్వేతాశ్వతర'** ఉపనిషత్తులో మాత్రమే మనకు 'మాయ'అన్న పదం కనిపిస్తుంది. మిగతా ఉపనిషత్తుల్లో ఈ పదం కనిపించదు. ఇది శంకరుడు సొంతంగా రూపొందించిన వాదమే. ఉపనిషత్తుల్లో **'బ్రహ్మ'** పదం చాలా చోట్లో దర్శనమిస్తుంది. బృహదారణ్యకం **"అహం బ్రహ్మాస్మి"** అంటుంది. అంటే బ్రహ్మను నేనే అయివున్నాను అని. పరబ్రహ్మకు, జీవిలోని ఆత్మకు భేదంలేదు అని, రెండూ ఒకటే అని. అంటే అద్వైత భావన బీజప్రాయంలో ఉన్నదన్నమాట.

మాండూక్యం **"అయమాత్మాబ్రహ్మ"** అంటుంది. అంటే ఈ ఆత్మమే పరబ్రహ్మ అని. దానికీ భేదంలేదు. అంటే ఒకటే అని. అంటే అద్వైతం అని. జీవిలోని ఆత్మకూ బ్రహ్మకూ భేదంలేదు జీవుల ఆత్మలో ఉన్నది బ్రహ్మే. ఆత్మ విడిగా లేదు అందులో బ్రహ్మలీనమై ఉన్నాడు. అవి రెండూ ఒకటే అంటే అద్వైతం అనే కాదా.

ఐతరేయం **"ప్రజ్ఞానం బ్రహ్మ"** అంటుంది. ప్రజ్ఞానం అంటే ప్రకృష్టమైన జ్ఞానం (pure consciousness) అని. ప్రతీజీవిలోనూ ఉన్న ప్రజ్ఞానమే బ్రహ్మ అన్నమాట.

ఛాందోగ్యం **"తత్వమసి"** అంటుంది. అది నీవే అయివున్నావు"అని. అంటే ఆ బ్రహ్మకూ నీ స్వస్వరూపజ్ఞానానికి తేడా లేదు. అని. నీస్వస్వరూప జ్ఞానమూ,బ్రహ్మవేరు కావు అని. అదే అద్వైతం అన్నభావం.

అయితే **'మాయ'** అన్న పదం శ్వేతాశ్వతర "ఉపనిషత్తులో మాత్రమే కనిపిస్తుంది. భగవదారాధన వల్ల **"విశ్వమాయ నివృత్తి"** జరుగుతుందని ఈ ఉపనిషత్తులో ఒకచోట ఉంది,**'విశ్వమాయ'**అంటే ప్రపంచాన్ని అవగాహన చేసుకోవటానికి అడ్డుగా నిలుస్తున్న **'మాయ'** అన్న మాట. శంకరుడు పది ఉపనిషత్తులకు భాష్యం రాశాడు. కనుక వాటిని లోతుగానే అధ్యయనం చేసి ఉంటాడు అనడం నిస్సందేహం. శంకరుని మాయవాద నిర్మాణానికి బహుశా శ్వేతాశ్వతర ఉపనిషత్తులో **'మాయ'** ప్రస్తావనే పునాది కావచ్చు. అయితే ఈ ఉపనిషత్తులోని 'అక్కడ కూడా ప్రాస్తావికంగా మాత్రమే ఉంది. **'మాయ'** అనే ఆపదం దీనిని ఆధారం చేసుకుని ఈయన తన పొంత వాదాన్ని చక్కగా అభివృద్ధి పరచాడు.

*వచ్చేనెలలో మిగతా తెలుసుకుందాం!...*

శ్రమపడి కృషి చేయి. అవతార పురుషుడవే అవుతావు.

# పండ్లు ఇలా తిన్నారంటే ఈజీగా బరువు తగ్గిపోతారు.



బరువు తగ్గడం పండ్లు సహాయపడతాయి. కానీ వాటిని సరైన పద్ధతిలో తింటేనే ప్రయోజనాలు అందుతాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

ఆరోగ్యంగా ఉండటంలో పండ్లు కీలకపాత్ర పోషిస్తాయి. శరీరానికి కావాల్సిన పోషకాలు అందించడమే కాదు,అందమైన రూపాన్ని,శరీరాకృతిని అందిస్తాయి. అందుకే సీజనల్ వారీగా వచ్చే పండ్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తారు. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. అయితే సరైన మొత్తంలో, విధానంలో తీసుకుంటే మాత్రమే అందుకు తగినఫలితం పొందుతారు. అధిక కేలరీలు, ఫైబర్,గ్లూకోజ్ ఉన్న పండ్లని వేరే వాటితో కలిపి తీసుకుంటే అది బరువు పెరగడానికి లేదంటే ఇతర ఆరోగ్య సమస్యలకి దారి తీస్తుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. అందుకే పండ్లు ఈ విధంగా తీసుకుంటే మీరు అనుకున్న లక్ష్యానికి చేరుకుంటారు.

**తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్,(జి1)పండ్లను ఎంచుకోవాలి-** చెర్రీస్,బెర్రీస్,యాపిల్స్,బేరివంటి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ పండ్లను ఎంచుకుంటే మంచిది. ఈ పండ్లు చక్కెరని రక్తప్రవాహంలోకి మరింత నెమ్మదిగా విడుదల చేస్తాయి. షుగర్ లెవల్స్‌ని నియంత్రించి,బరువు పెరిగేందుకు దోహదపడే వాటిని నిరోధిస్తాయి.

**ప్రొటీన్‌తో జత చేయండి-** పండ్లు తిన్న తర్వాత సంతృప్తికరంగా అని పించాలంటే వాటిని ప్రొటీన్‌తో కలిపి తీసుకోవాలి. గ్రీక్ పెరుగు,కాటేజ్ చీజ్ లేదా గింజలు వంటి ప్రొటీన్ రిచ్‌ఫుడ్స్ తీసుకోవడం వల్ల ఆకలిని నియంత్రిం చడంలో సహాయపడుతుంది. ఎక్కువ కాలం పొట్ట నిండుగా ఉంటుంది.

**ఖాళీ కడుపుతో అసలే వద్దు-**పండ్లు పోషకమైనవే. కాని ఖాళీ కడుపుతో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీన్ని నివారించేందుకు ప్రోటీన్,ఆరోగ్యకరమైన కొవ్వులు తృణధాన్యాలు కలిగిన సమతుల్య భోజనం లేదా చిరుతిండిలో భాగంగా పండ్లు తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**పరిమాణం ముఖ్యం-** పండ్లు ఆరోగ్యకరమైనవే కదా అని అతిగా తినకూడదు. ఎందుకంటే ఇవి సహజ చక్కెరలు, కేలరీలని కలిగి ఉంటాయి. చిన్న పరిమాణంలో వాటిని తీసుకోవాలి. ప్రత్యేకించి బరువు తగ్గాలని లక్ష్యంగా పెట్టుకుంటే తప్పనిసరిగా కొద్ది మొత్తంలో మాత్రమే మాత్రమే పండ్లు తీసుకోవాలి. ఒక పండు కాకుండా అన్ని రకాల పండ్ల ముక్కలు కలిపి తీసుకుంటే ఇంకా మంచిది.

**భోజనంలో పండ్లు-** స్నాక్స్‌గా పండ్లు తీసుకునే బదులుగా అదనపు పోషకాలు, ఫైబరు కోసం వాటిని భోజనంలో భాగంగా చేర్చుకుంటే మంచిది. ముక్కలు చేసిన పండ్లు సలాడ్‌లో జోడించుకోవచ్చు. వాటిని స్మూతీస్‌లో కలుపుకోవచ్చు. అలాగే తృణధన్యాలు,ఓట్మీల్ టాపింగ్స్ ఉపయోగించుకోవచ్చు.

**రసాలు వద్దు.. పండ్లు మంచిది-** పండ్ల రసాలు సౌకర్యవంతంగా అనిపించినప్పటికీ అవి తక్కువ ఫైబర్‌ని కలిగి ఉంటాయి. చక్కెర,కేలరీలు ఎక్కువ. జీర్ణక్రియకి సహాయపడి,ఆకలిని నియంత్రించడంలో సాయం చేసే ఫైబర్ పొందాలంటే పండ్లు తినడమే ఉత్తమం. పోషక ప్రయోజనాలు పొందేందుకు అన్ని రకాల పండ్లు తినడం మంచిది.

***గమనిక:-*** పలు అధ్యాయనాలు,పరిశోధనల నుంచి సేకరించిన సమాచారాన్ని ఇక్కడ యథావిధిగా అందించాం. ఇది వైద్య నిపుణుల సూచనలకు ప్రత్యామ్నాయం కాదు. తప్పకుండా వైద్యుడు లేదా ఆహార నిపుణుల సలహా తీసుకున్న తర్వాతే ఈ ఆహారాన్ని మీ డైట్‌లో చేర్చుకోవాలి. ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసమే.

సత్యం ఉన్న చోట దైవం ఉంటుంది. దైవం ఉన్నచోట విజయం సిద్ధిస్తుంది.

# ఆహార పదార్థాలు రుచిగా ఉండాలంటే. . .



